MAHILA SADHIKARATHA

# మహిళా సాధికారత

స్వయంసహాయ ఉద్యమ సమాచార తెలుగు మాస పత్రిక

mas

సంపుటి : 21 సంచిక: 8 రంగారెడ్డి ఏప్రిల్ 2023 పేజీలు : 36 వెల : రూ. 10/-


## ఫలప్రదంగా ముగిసిన హరిత నవీకరణల ప్రాజెక్ట్!




బెంగళూరులో జరిగిన జి ఐ సి ప్రాజెక్ట్ ముగింపు సమావేశంలో శ్రీ సి ఎస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన ... ఎఫ్ పి ఓల ప్రతినిధులతో శ్రీ సి ఎస్



మదనపల్లిలో జి ఐ సి ముగింపు సమావేశం



తెలంగాణా మిల్లెట్స్ మ్యాన్
సతీష్ కన్నుమూత



ఆజీవ ఎఫ్ పి ఓకు నాబార్డ్ చిరుధాన్యాల అవార్డు






పీలేరులో లయన్స్ ప్రాంతీయ సదస్సులో శ్రీ సి ఎస్ రెడ్డి ప్రసంగం ... ఎఫ్ పి ఓల ప్రతినిధులతో లయన్స్ గ్రూప్ ఫోటో

## మహిళా దినోత్సవ చిత్రమాలిక





ఆజీవ ఎఫ్ పి ఓకు రూరల్ మార్ట్ వ్యాన్‌ను అందజేస్తున్న నాబార్డ్ సిజిఎం శ్రీమతి సుశీల, శ్రీ సిఎస్ రెడ్డి ,
నల్లమాడలో శ్రీమతి కళామణికి సన్మానం, ధరణి ఎఫ్ పి ఓ లో మహిళా దినోత్సవ దృశ్యం

NABARD

నాబార్డ్ సౌజన్యంతో ....

# జీవనోపాధుల బలోపేతం


ప్రత్యామ్నాయ పంటల సాగు పద్ధతులు...
చిన్న, సన్నకారు రైతులకు అదనపు ఆదాయ మార్గాలు

## చేపట్టే పనులు

డైరీఫాం, పౌల్ట్రి

పందిళ్ళపై
కూరగాయల సాగు

బహుళ
పంటల సాగు




పెరట్లో కూరగాయల
పెంపకం

చిరు ధాన్యాల సాగు

చిరు ధాన్యాల ప్రాసెసింగ్

# మహిళా సాధికారత

సంపుటి 21 సంచిక 8




సంపాదకీయం

## కొత్తదనం !

2022-23 ఆర్థిక సంవత్సరం ముగిసింది. 2023-24 ఆర్థిక సంవత్సరం మొదలైంది. నిన్నటి అనుభవాలను, నేర్చుకున్న పాఠాలను నేడు మననంచేసుకుంటూ, మరింత ఫలప్రదమైన రేపటికి సన్నద్ధులం కావాలి. అదే పాత కొత్తల మేలు కలయిక! 'ధనమూలమిదం జగత్ ' అని పెద్దలు చెప్పిన మాటను గుర్తుంచుకోవాలి. డబ్బే లోకంగా ప్రవర్తించడం సరికాదు కాని, లోకంలో సజావుగా మనుగడ సాగించాలంటే డబ్బు ప్రాధాన్యాన్ని మరువకూడదు. వ్యక్తికైనా, కుటుంబానికైనా, వ్యవస్థకైనా యిది విస్మరించకూడని నిత్యసత్యం! వందల, వేలాది మందికి బాధ్యత వహించే స్వయంసహాయ సమాఖ్యలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలవంటి సామూహిక వ్యవస్థలపై ఈ బాధ్యత మరింతగా వుంటుంది. సరే, ఈ నూతన ఆర్థిక సంవత్సరంలో ఏమేం చేయాలో, ఎలా చేయాలో, కొత్తగా వేటివేటికి అవకాశం వుందో, పాతవాటిలో వేటిని వదిలివేయాలో, వేటిని సరిదిద్దుకోవాలో సూచించే , బడ్జెట్ అనే జమాఖర్చుల అంచనాల చిట్టాను యిప్పటికే తయారుచేసుకుని వుంటాం. బడ్జెట్ అనేది ఆ సంవత్సరానికి మన ఆర్థిక ప్రణాళిక. ముందు చూపుతో , వాస్తవిక దృష్టితో దానిని ఎంత పకడ్బందీగా రూపొందించుకోగలిగితే, ఎంత సక్రమంగా అమలు చేయగలిగితే, వ్యవస్థ నిర్వహణ అంత సులువవుతుంది, అంతగా ప్రగతి సాధ్యమవుతుంది. ముందే అనుకున్నట్టు ప్రతిదానిలో నిన్నటితో నేటిని బేరీజు చేసుకుని రేపటికి సిద్ధంకావాలి. అదనంగా ఒక్క రూపాయి సంపాదించడం ఎలా వున్నా అనవసరంగా ఖర్చుచేసే ఒక్క రూపాయినైనా ఎలా ఆదా చేసుకోవచ్చో ఆలోచించాలి. లేకపోతే చిల్లుకుండలో నీటి లాగా ఎంత ఎక్కువ సంపాదించినా అంతా వ్యర్థంగా ఖర్చవుతూ, అభివృద్ధి మందగిస్తుంది. ఖర్చును ఆచరణాత్మక పరిధికి పరిమితం చేసుకోవడమే ఆర్థిక క్రమశిక్షణ. ఇక, అదనపు ఆదాయ మార్గాల అన్వేషణ నిరంతరం కొనసాగుతూనే వుండాలి. బడ్జెట్ కేవలం ఒక అంచనా మాత్రమే. సాధారణంగా,అప్పటికి అందుబాటులో వున్న వనరులను, అవకాశాలను దృష్టిలో పెట్టుకుని దానిని రూపొందిస్తారు. కాని ప్రపంచమంతా మన ముంగిట్లోకే వచ్చిన నేటి పరిస్థితులలో, రోజురోజుకు ఎన్నో మార్పులు. ఎన్నో అనుకూలాలు, మరెన్నో ప్రతికూలాలు. అనుకూలాలను అందిపుచ్చుకుంటూ, ప్రతికూలాలను అనువుగా మార్చుకోగలగడమే అసలైన సామర్థ్యం. శిక్షణలద్వారా నేర్చుకున్న పాఠాలను, అవగాహన పర్యటనల ద్వారా పొందిన అనుభవాలను మననంచేసుకుని, పరిస్థితులకు అనుగుణంగా మన ఆలోచనలకు మెరుగులు దిద్దుకుంటూ, ఎప్పటికప్పుడు ముందడుగు వేస్తూనే వుండాలి. అప్పుడు ఆదాయం పెరుగుతుంది, అభివృద్ధి జరుగుతుంది, సభ్యులకు మరిన్ని ప్రయోజనాలు అందుతాయి. ఇదే ప్రగతి సూత్రం ! ఈ లక్ష్య సాధనకు మనందరం శక్తివంచన లేకుండా కృషిచేద్దాం. అవసరమైన మార్గదర్శనం చేయడానికి, సలహాలు, సూచనలు యివ్వడానికి ఏపిమాస్ ఎప్పుడూ సిద్ధంగానే వుంటుంది. అయితే, ఆ తోడ్పాటును అందుకుని, సరికొత్త ఆలోచనలతో ఎవరికి వారుగా మరింతగా ఎదగగలగాలి. చేయిపట్టి నడిపించడం కొన్నాళ్ళే ముద్దుగా వుంటుంది. అంతకు మించి కొనసాగితే అది అంగవైకల్యం అవుతుంది. ఉదాహరణకు జి ఐ జడ్ తోడ్పాటుతో ఏపిమాస్ మార్గదర్శకత్వంలోని ఎఫ్ పి ఓలలో అమలుచేసిన 'హరిత నవీకరణల' ప్రాజెక్ట్ ఇటీవల ముగిసింది. కాని కథ అక్కడితో ముగిసిపోలేదు. వ్యవసాయంలో, ఉద్యానకృషిలో కొత్త కొత్త ఆలోచనలతో ఎలా మున్ముందుకు సాగవచ్చునో ఈ ప్రాజెక్ట్ క్లుప్తంగా మనకు నేర్పింది. మన బుద్ధికి పదునుపెట్టి దానిని ఎంతగా విస్తరించుకో గలుగుతామనేది మన సామర్థ్యానికి గీటురాయి. చూడగలిగితే అంతటా, ఎప్పుడూ నూతనత్వమే! అభివృద్ధికి అంతేమిటి? ఆ దిశగా మన ఆలోచనలను సారిద్దాం, ముందు వరుసలో నిలుద్దాం!


Edited, Printed, Published and owned by **T.Chandra Sekhar Reddy;** Printed at Kala Jyothi Process Pvt. Limited, S No:185, Kondapur, Hyderabad-500133, Ranga Reddi District, Telangana;Published at Mahila Abhivruddhi Society, Andhra Pradesh (APMAS), Plot No.11&12,HUDAColony, Tanesha Nagar, Near DreamVally,Manikonda,Rangareddi District,Hyderabad-500089. **Editor:**T.**Chandra Sekhar Reddy**


ప్రగతికి పునాది నమ్మకం కాదు, సందేహం

# మహిళా సాధికారత


**ఎడిటర్ : టి.చంద్రశేఖర రెడ్డి      అసోసియేట్ ఎడిటర్ : జె.వి. క్రిష్ణమూర్తి**

ఎడిటోరియల్ కమిటి : ఏ. కళామణి, ఎస్. రామలక్ష్మి, ఎన్.వినాయకరెడ్డి, బి.వెంకటేశ్వర్లు

కంపోజింగ్, డిజైనింగ్ : ఎన్. రమాదేవి    కన్సల్టెంట్ : కె.రఘురామరాజు


## లోపలి పేజీలలో ....


- ఏడేళ్ళ జి.ఐ.సి. ఫలప్రదంగా ముగింపు ! ...05
- మదనపల్లిలో జి ఐ సి ముగింపు సమావేశం ...07
- మహిళా శక్తిని చాటిచెప్పిన మహిళా దినోత్సవాలు ...09
- తెలంగాణాలో ఘనంగా మహిళా దినోత్సవం ...11
- 'ప్రజా సంస్థల సాధికారత' పై లయన్స్ సదస్సు ...13
- తల్లిపాలు ప్రేమ, వాత్సల్యాల జీవామృతం! ...15
- తెలుగు రాష్ట్రాలలో నాబార్డ్ కార్యక్రమాలు ...16
- వెదురుతో గృహాలంకరణ కళాకృతులు ...18
- మహిళలకు ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్ ...20
- మహిళల్లో గర్భధారణకు చేటుచేసే 5 అంశాలు ...21
- ఆవుపేడతో ఎన్నెన్నో నిత్యావసర ఉత్పత్తులు ...22
- మామిడికి 'తేనెమంచు' బెడద ...24
- మహిళల ఆరోగ్య సంరక్షణకు 'వాష్' రుణాలు ...25
- తెలంగాణ మిల్లెట్ మ్యాన్ శ్రీ సతీశ్ ఇక లేరు ...26
- పండ్లు పండించడంలో బహుపరాక్ ! ...27
- రైతులకు నెలకు 3 వేల రూపాయల పింఛన్ ...29
- రోగనిరోధకశక్తికి దివ్యౌషధం తేనె,నిమ్మరసం! ...30
- ఉపాధి'కి ఆధార్ లింక్‌తో అక్రమాలకు అడ్డుకట్ట ...31
- ప్రభుత్వాలు ఊతమిస్తేనే కోళ్ళ పరిశ్రమ కళకళ ...32
- పోషకాల ఖజానా బూడిద గుమ్మడి ! ...33
- మహిళలపై ప్రబలంగా ఉగ్రవాద హింస! ...34


## 'మహిళాభివృద్ధి సొసైటీ' (మాస్)

'మహిళా సాధికారత' పత్రిక మాతృసంస్థ మహిళాభివృద్ధి సొసైటీ. దీనిని ఏపిమాస్ అని, మాస్ అని కూడా సంక్షిప్తంగా పిలుస్తారు. 2001జూన్ 14 వ తేదీన పబ్లిక్ సొసైటీగా మహిళాభివృద్ధి సొసైటీ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంగా ఏర్పాటైంది. తెలుగు రాష్ట్రాలలో, మన దేశం లోని ఇతర అనేక రాష్ట్రాలలో స్వయంసహాయ సంస్థల సుస్థిరాభివృద్ధికి విశేష సేవలను అందించిన ఈ సంస్థ ప్రస్తుతం రైతుల అభ్యున్నతికి, పర్యావరణ పరిరక్షణకు, ఆదర్శ గ్రామాల నిర్మాణానికి, స్వయంసహాయ సంస్థల స్వయం నియంత్రణకు గణనీయమైన కృషి చేస్తున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రధాన కార్యదర్శిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శ్రీ కె. మాధవరావు ఛైర్మన్‌గా వివిధ రంగాలలో విశేషానుభవం గడించిన ప్రముఖులు ఈ సంస్థ పాలకవర్గంలో వున్నారు. సంస్థ వ్యవస్థాపక సి ఇ ఓ శ్రీ సి ఎస్ రెడ్డి ఎండి గా, సిఇఓ గా వున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్‌లలో కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఈ సంస్థకు ప్రధాన కార్యాలయంతోపాటు, ఒక ప్రాంతీయ కార్యాలయం, 21 క్షేత్ర కార్యాలయాలు వున్నాయి. దాదాపు 250 మందికి పైగా సిబ్బంది వున్నారు. ప్రజలకు అవగాహన కలిగించడం కోసం మహిళా సాధికారత పత్రికతోపాటు వివిధ వైజ్ఞానిక పుస్తకాలను, ఈ సంస్థ ప్రచురిస్తుంటుంది.


| ప్రోత్సాహక చందా | | |
|---|---|---|
| ఏడాదికి | : | రూ. 110 |
| రెండేళ్ళకు | : | రూ. 200 |
| మూడేళ్ళకు | : | రూ. 280 |

| ప్రకటన ఛార్జీలు | | |
|---|---|---|
| మల్టీకలర్ ఫస్ట్ పేజి (సగం)/బ్యాక్ పేజి(పూర్తి) | : | రూ. 25,000 |
| మల్టీకలర్ ఇన్‌సైడ్ కవర్ పేజి (పూర్తి) | : | రూ. 15,000 |
| బ్లాక్ అండ్ వైట్ లోపలి పేజి (పూర్తి) | : | రూ. 10,000 |

**చందాలు లేదా ప్రకటనలకోసం పంపే డిడిలను 'ఏపిమాస్ -హైదరాబాద్' పేరుమీద పంపాలి**



మహిళా సాధికారత, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్,
డ్రీమ్‌వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089. ఫోన్ : 08413-403118
Web: www.apmas.org, E Mail: info@apmas.org


పుస్తకాలు లేని గది ఆత్మలేని శరీరం లాంటిది

# ఏడేళ్ళ జి.ఐ.సి. ఫలప్రదంగా ముగింపు !

–ప్రహల్లాద, భవ్య

**ఆం**ధ్రప్రదేశ్ రాష్ట్ర ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని సన్న, చిన్నకారు రైతులు ముఖ్యంగా మహిళలు, యువతతో కూడిన రైతు ఉత్పత్తిదారు సంస్థలను (ఎఫ్ పి ఓలను) బలోపేతం చేయడం ద్వారా టమాట విలువ గొలుసు కార్యక్రమాలలో ఉత్పత్తి, ఉత్పాదకత పెంపుదల, లాభదాయకత సాధించే దిశగా 2016 నుండి ఏడు సంవత్సరాలు జర్మనీకి చెందిన జి.ఐ.జడ్ వారి ఆర్థిక సహాయంతో ఏపిమాస్ సంస్థ హరిత వినూత్న కేంద్ర పథకాన్ని, నిరాఘాటంగా విజయవంతంగా అమలు పరిచినది. జి.ఐ.జడ్ వారితో కుదిరిన ఒప్పందం



ప్రకారం ఈ పథకం 2022 డిసెంబరు నాటికి పూర్తి అయినది. హరిత వినూత్న కేంద్ర పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా కర్ణాటక, మహారాష్ట్ర మొదలగు రాష్ట్రాలలో కూడా జి.ఐ.జడ్ వారు అమలుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏపిమాస్ సంస్థ లాగా కర్ణాటక, మహారాష్ట్రలలో ఎ.ఎఫ్.సి సంస్థ ఈ కార్యక్రమాన్ని అమలు పరిచినది

ఈ సందర్భంగా జి.ఐ.జడ్ వారు03.03.2023 వ తేదీ బెంగలూరు మహానగరంలో జి.ఐ.జడ్ ఇండియా ప్రాజెక్టు సంచాలకులు శ్రీ గేర్రిట్ అధ్యక్షతన కన్నుల పండువుగా ముగింపు సమావేశం జరిగినది. ఈ సమావేశంలో మూడు రాష్ట్రాల నుండి దాదాపు రెండు వందలమంది సిబ్బంది, రైతు ఉత్పత్తి దారు సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

**ప్రతి రాష్ట్రము నుండి ఒక స్టాల్:** ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్ర నుండి అమలుసంస్థలు చేపట్టిన వివిధ కార్యక్రమాలను తెలుపుతూ ప్రతి రాష్ట్రంవారు ఒక స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఏపిమాస్ స్టాల్‌లో ఏపిమాస్ సంస్థ ఇప్పటి వరకు ముద్రించిన వివిధ రకాల కరపత్రాలు, శిక్షణా కరదీపికలు, ఫ్లిప్ చార్టులు, హైబ్రిడ్ టమాటలు మొదలగు వాటిని ప్రదర్శించడం జరిగినినది..

**ప్రగతి నివేదికలు :** గత ఏడు వసంతాలుగా చేపట్టిన కార్యక్రమాలను వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన రైతు సంఘాల ప్రతినిధులు చదివి వినిపించడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ నుండి ఎం.టమాట రైతు ఉత్పత్తిదారుల కంపెనీ డైరెక్టర్ శ్రీమతి సంధ్యారాణి, కౌండిన్య రైతు ఉత్పత్తిదారుల కంపెని డైరెక్టర్ శ్రీ మజోజ్ కుమార్ రెడ్డిలు ఇప్పటివరకు జరిగిన ప్రగతిని అందరికి తెలియజేయడం జరిగింది.

**సభ్యుల మనోభావాలుతో విడియో ప్రదర్శన :** గత ఏడు సంవత్సరాలుగా హరిత వినూత్న కేంద్రము ద్వారా రైతులకు కలిగిన లబ్ధిని ఎంపిక చేసిన రైతుల ద్వారా ముందుగా వీడియోలు తీసి ప్రదర్శించడం జరిగింది. మదనపల్లి, నిమ్మనపల్లి, రామసముద్రం మొదలగు మండలముల నుండి రైతులు తమ మనోభావాలు తెలియ జేసినారు.

**ఏపిమాస్ ప్రగతి, భవిష్యత్:** సన్న, చిన్నకారు రైతులు ముఖ్యంగా మహిళలు, యువత కొరకు ఏపిమాస్ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాలను, భవిష్యత్‌తో రైతు ఉత్పత్తిదారు సంస్థల చేపట్టవలసిన కార్యక్రమాలను ఏపిమాస్ సి.ఈ.ఓ శ్రీ సి.ఎస్.రెడ్డి గారు వివరించారు.

**చిత్తూరు జిల్లాలో ప్రగతిపై కోలాటం :** చిత్తూరు జిల్లాలో గత ఏడు సంవత్సరాలుగా ఏపిమాస్ సంస్థ జి.ఐ.జెడ్ వారి సహాయముతో చేపట్టిన కార్యక్రమాలను పాట లాగా తయారు చేసుకొని చిత్తూరు ఏపిమాస్ సిబ్బంది కోలాటం రూపంలో

నీకే కాదు నీ శత్రువుకూ స్వేచ్ఛ అవసరమే ; లేకుంటే నీ స్వేచ్ఛకు ప్రమాదం పొంచి వున్నట్లే

ప్రదర్శించడం సభ్యులనందరిని ఆకట్టుకొంది. ఈ కోలాటం కొరకు సిబ్బందిని సమాయత్త పరచడంలో ఏపిమాస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ వినాయకరెడ్డి కీలక భూమిక పోషించినారు. ఈ పాటలో జి.ఐ.జడ్ వారి పథకములో భాగంగా అమలు చేసిన ప్రతి కార్యక్రమమము తెలియజేయడం జరిగినది.

**ఉర్లగడ్డ ఆటలో టమాట రైతు గెలుపు :** జి.ఐ.సి. పథకములో భాగంగా కర్ణాటక & మహారాష్ట్ర రాష్ట్రములో ఉర్లగడ్డపంటలో విలువ గొలుసు కార్యక్రమాలను ఎ.ఎఫ్.సి. సంస్థ చేపట్టుచున్నది. ఈ ముగింపు సమావేశములో ఉర్లగడ్డల నిర్వాహకులు "ఎన్ని ఉన్నాయో కనుక్కోండి చూద్దాం" అనే పేరుతో మూడు సైజుల ఉర్లగడ్డలను ఒక పొడుగాటి పాత్రలో నింపి ఎన్ని ఉర్లగడ్డలు ఉన్నవో ఊహించి కనుక్కోండి అనే అందరికి తెలియజేసినారు. మూడు రాష్ట్రముల రైతులు ఊహించి ఒక సంఖ్యను ఒక చీటిపై వ్రాసి రహస్య పెట్టెలో వేయడం జరిగింది.

చివరిగా నిర్వాహకులు ఈ పోటిలో పాల్గొన్నవారి చీటీలు చూసి ఏపిమాస్ ద్వారా టమాట విలువ గొలుసులో భాగంగా అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం రైతు ఉత్పత్తిదారు సంస్థ కార్యవర్గ సభ్యులు శ్రీ రూప్‌కుమార్ రెడ్డిని విజేతగా ప్రకటించి బహుమతిని అందజేయడం జరిగింది. దీంతో ఉర్లగడ్డ పంటల పోటిలో టమాట రైతు గెలుపొందినట్లు అయింది. ఇలా ఈ సమావేశము కనుల పండుగా సాగింది.

**జి.ఐ.సి ఆకారంలో ప్రతినిధులు :** సమావేశం అనంతరం సమావేశమునకు విచ్చేసిన వారి అందరిని జి.ఐ.సి ఆకారంలో నిల్చోపెట్టి డ్రోన్ కెమేరాతో ఫోటో తీసినారు. ఈ ఫోటోలను గుర్తుగా పెట్టుకొనుటకు సమావేశంలో పాల్గొన్నవారి అందరికి పంచి పెట్టడం జరిగింది.

**అరిటాకు భోజనం :** జి.ఐ.సి సప్తమ వార్షిక మహాసభ చివరికా పూర్తిగా దక్షణ భారతదేశ వంటకాలతో సహా బంతి అరిటాకు భోజనాలతో ఆనందదాయక వాతావరణం లో కన్నుల పండుగగా జరిగింది.

■

**జి.ఐ.సి పాట**

**జి ఐ సి ముగింపు సమావేశంలో పాడిన పాట**

రండిరో రండన్న సంఘాలు పెట్టినాము సంగతేందో చూద్దాం
రండిరో రండన్న (రండిరో రండన్న)
రండిరోరండమ్మా సంఘాలు పెట్టినాము సంగతెందో చూద్దాం
రండిరోరండమ్మా (రండిరో రండమ్మా)
జిఐసి పనులంటూ శీపిమాసొచ్చింది (జిఐసి)
ఊరూరా తిరిగినారు మీటింగ్ లేట్టినారు (ఊరూరా)
మీటింగ్ లేట్టినారు సంగతెందో చెప్పినారు (మీటింగ్)
చిన్న కారు సన్న కారు పేద రైతులన్నారు (చిన్నకారు)
రైతు సంఘ మన్నారు – వాటాధనమన్నారు (రైతు)
రైతు సంఘులు చేసినాం వాటాధనం కట్టినాము (రండిరో)
డెమో రైతులన్నారు, పొలం బడులన్నారు(డెమో)
పొలంబడి పెట్టినారు కొత్త పాటం నేర్పినారు (పొలం బడి)
కంచ పంటలన్నారు ఎర పంటలన్నారు (కంచ పంట)
పసుప రంగు నీలిరంగుజిగురు అట్టలన్నారు (పసుప రంగు)
కషాయాలన్నారు జీవామ్రుతమన్నారు (కషాయాలన్నారు)
పైవన్ని వాడితే ఖర్చు తగ్గునన్నారు (రండిరో)
జి.ఐ.ఎఫ్.నిధులంటూపెట్టు బడులిచ్చినారు (జి.ఐ.ఎఫ్ )
రైతు అవసరాలన్నీ కలసికట్టుగన్నారు (రైతు అవస )
కలసికట్టుగా కొంటె ఖర్చు తగ్గునన్నారు (కలసి)
రైతుఅంగడిపెట్టినాముఅవసరాలు తీర్చినాము (రైతు)
కలసి అమ్మితేనేమో ఆదాయ మన్నారు (కలసి అమ్మితే)
ఖర్చులేమో తగ్గి పోయా ఆదాయము పెరిగిందాయే(రండి)
వందనాలు వందనాలు అందరికి వందనాలు (వందనాలు)
వందనాలు వందనాలు వాటాదారులకొందనాలు (వందనాలు)
వందనాలు వందనాలు ఎఫ్.పి.ఓలకొందనాలు (వందనాలు)
వందనాలు వందనాలు ఏపిమాస్కొందనాలు (వందనాలు)
వందనాలు వందనాలు జి.ఐ.జెడ్కొందనాలు (వందనాలు)

■

# మదనపల్లిలో జి ఐ సి ముగింపు సమావేశం

– ప్రహల్లాద,వినాయకరెడ్డి




సన్న, చిన్నకారు రైతులు ముఖ్యంగా మహిళలు మరియు యువతతో కూడిన రైతు ఉత్పత్తిదారు సంస్థలను బలోపేతం చేయుట ద్వారా టమాట విలువ గొలుసు కార్యక్రమాలలో ఉత్పత్తి ఉత్పాదక పెంపుదల, లాభదాయకత సాధించే దిశగా గత ఏడు సంవత్సరాలు జి.ఐ.జెడ్ జర్మనీ వారి ఆర్థిక సహాయముతో ఏపిమాస్ సంస్థ హరిత వినూత్న కేంద్ర పథకాన్ని నిర్విరామంగా విజయవంతంగా అమలు పరిచినది. ఈ కార్యక్రమ ముగింపు సమావేశమును ఏపిమాస్ సంస్థ 29.03.2023వ తేది మదనపల్లిలో రైతు ఉత్పత్తిదారు సంస్థల ప్రతినిధులు, సిబ్బంది, ఏపిమాస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ఆహూతుల మధ్య కోలాహలంగా సాగింది. ఎం టమాట రైతు ఉత్పత్తిదారుల కంపెని డైరెక్టర్ ఇతర



ప్రతినిధులచే జ్యోతి ప్రజ్వలనతో సమావేశం ప్రారంభమైనది. సమావేశ ప్రారంభంలో ఏపిమాస్ డైరెక్టర్ శ్రీ వినాయకరెడ్డి మాట్లాడుతూ గత 7 సంవత్సరాలుగా జి.ఐ.జడ్ జర్మనీ వారి ఆర్థిక సహాయముతో దాదాపు రు.13.10 కోట్ల వ్యయంతో 8 మండలములోని 8600 మంది రైతులతో ప్రత్యక్షంగాను, మరో 18 మండలముల లోని 7500 మంది రైతులతో పరోక్షంగాను ఏపిమాస్ సంస్థ వివిధ రకాల వినూత్న కార్యక్రమాలను చేపట్టిందని, రైతులే యజమానులుగా ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తిదారు సంస్థలు సుస్థిరత దిశగా సాగాలని, అందులకు ఏపిమాస్ సాంకేతిక సహకారం అందిస్తుందని తెలియజేసినారు.


**రైతు ఉత్పత్తిదారు సంస్థల ప్రతినిధులచే ప్రగతి వివరణ**

గత ఏడు సంవత్సరాలుగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు సాధించిన విజయాలు సంక్షిప్తంగా రెండు పేజీలలో నివేదికలు తయారుచేసి, ఈ సమావేశములో చదివి సభ్యులకందరికీ పంచి పెట్టడం జరిగినది.

**వ్యాపార సంస్థలుగా రైతు ఉత్పత్తిదారు సంస్థలు:**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏపిమాస్ ద్వారా ఏర్పాటైన రైతు ఉత్పత్తి దారు సంస్థలు వ్యాపారమునకు కావలసిన లైసెన్సులు పొంది అంచలంచలుగా వ్యాపార సంస్థలుగా ఎదిగి తమ సభ్య రైతులకు కావలసిన వివిధ రకాల ఉత్పాదకాలు అనగా ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పనిముట్లు మొదలగునవి తక్కువ ధరలకు అమ్ముతూ సభ్య రైతులకు వివిధ రకాల సేవలు అందించుచున్నారు. ఇప్పటివరకు మూడు సంవత్సరాలు అనుభవము వున్న రైతు ఉత్పత్తిదారు సంస్థ ప్రతి సంవత్సరం

దురాగతాలు చేసే వారికంటె ఉలుకుపలుకు లేకుండా వుండేవారి వల్లనే మరింత చేటు




రూ.లు 1.0 కోటి నుండి 3.0 కోట్ల వ్యాపారం చేయుచున్నది. ఈ వ్యాపారము మరింత పెంచుకుంటూ సంస్థల నిర్వహణకు కావలసిన నిధులు స్వంతంగా సమకూర్చు కుంటూ సుస్థిరత దిశగా ముందుకు సాగాలని ఏపిమాస్ కోరుకుంటున్నదని ఏపిమాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వినాయకరెడ్డి తెలిపారు.

**ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన ఏపిమాస్ సి.ఈ.ఓ**

గత ఏడు సంవత్సరాలుగా విజయవంతంగా అమలు జరిగిన హరిత వినూత్న కేంద్ర పథకాన్ని చిత్తూరు జిల్లాకు తీసుకొని రావడంలో కీలకపాత్ర పోషించిన ఏపిమాస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ సి.ఎస్.రెడ్డిగారు హైదరాబాదులో మరో కార్యక్రమంలో తీరిక లేకుండా ఉన్నందున మదనపల్లిలో జరిగిన ఈ కార్యక్రమానికి హాజరు కాలేక పోయారు. అందువలన సమావేశానికి హాజరైన రైతు ఉత్పత్తిదారు సంస్థల ప్రతినిధులకు గత ఏడు సంవత్సరాలుగా హరిత వినూత్న కేంద్ర పథకాన్ని విజయవంతంగా అమలు జరిపినందులకు ఫోన్ ద్వారా తమ శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ఎంతో శ్రమపడి రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఒక స్థితికి తెచ్చామని, ఇదే ఒరవడిలో ముందుకు సాగాలని అందుకు ఏపిమాస్ సంస్థ తోడ్పాటునందిస్తుందని తెలిపారు.

**రైతు సంస్థల ప్రగతిని కొనియాడిన ప్రభుత్వ అధికారులు**

ఈ కార్యక్రమానికి అతిధులుగా హాజరైన మదనపల్లి వ్యవసాయ అధికారి శ్రీ నాగప్రసాద్, పశువైద్య సహాయ సంచాలకులు శ్రీ శ్రీధర్‌రెడ్డి ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఏపిమాస్ ద్వారా ఏర్పాటైన రైతు ఉత్పత్తిదారు సంస్థల ప్రగతిని కొనియాడుతూ ప్రభుత్వపరంగా అందుబాటులో వున్న రైతు అభివృద్ధి కార్యక్రమాలను తెలియజేశారు.

**జ్ఞాపికల బహూకరణ**

గత ఏడు సంవత్సరాలుగా విజయవంతంగా ముందడుగువేస్తున్న రైతు ఉత్పత్తిదారు సంస్థలకు ఏపిమాస్, జి.ఐ.సి తరపున జ్ఞాపికలను బహుకరించారు. అదేవిధంగా రైతు ఉత్పత్తిదారు సంస్థల ప్రగతిలో ఆ సంస్థల పాలక వర్గముతో పాటు వారి ముఖ్య కార్యనిర్వహణ అధికారులు కీలక భూమిక పోషిస్తున్నారు. ముఖ్యంగా మహిళలు అవిశ్రాంతంగా కష్టించి పనిచేస్తున్నందుకు వారికి కూడా వ్యక్తిగతంగా జ్ఞాపికలను బహూకరించారు. ఈ సమావేశానికి హాజరైన వారందరికి బ్యాగులు ఇచ్చి చిరు సత్కారం చేయడంతో ఈ సమావేశం ముగిసింది. ■

## నిల్వ ఉంచిన పత్తితో దద్దుర్లు

ఇళ్లల్లో నిల్వ ఉంచిన పత్తితో కుటుంబీకులకు. దద్దుర్లు వస్తున్నాయి. పత్తి చేతికొచ్చే సమయంలో ధర లేకపోవడంతో రేగోరడు ఇళ్లలోనే పత్తిని నిల్వ చేసుకున్నారు. రెండు నెలలు అవుతున్నా పత్తి ధర పెరగకపోగా నిల్వ చేసిన పత్తితో బ్యాక్టీరియా వ్యాపించి ఇండ్లలో వారికి దురదలు వస్తున్నాయి. పత్తికి ధర లేకపోవడంతో అమ్ముకోలేకపోతున్న రైతుల కుటుంబీకులకు దద్దుర్లు వస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. నష్టాలకైనా పత్తిని అమ్ముకుందామంటే కొనేందుకు వ్యాపారులు ముందుకు రావడంలేదు. ఇళ్ల నుంచి పత్తిని మరో చోటకు తరలిద్దామంటే కూలీలు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ■

నిన్ను పదేపదే వేధించే వారివల్ల నీ ఆత్మబలం పెరుగుతున్నట్టు , వారి బలం క్షీణిస్తున్నట్టు

# మహిళా శక్తిని చాటిచెప్పిన మహిళా దినోత్సవాలు

– ప్రహల్లాద, వినాయకరెడ్డి

**ఒ**కవైపు కుటుంబంలోనూ మరోవైపు సమాజ అభివృద్ధి లోను వివిధ భూమికలు పోషిస్తున్న మహిళల ప్రాదాన్యతలు రాను రాను పెరుగుతున్నాయి. తల్లిగా, చెల్లిగా, అక్కగా, భార్యగా, స్నేహితురాలిగా, సామాజిక కార్యకర్తగా, అధికారిణిగా వివిధ పాత్రలతో తనదైన శైలిలో దూసుకు పోతున్న 'స్త్రీ' ల శక్తి సామర్థ్యాలను ఈ సమాజం అంతగా గుర్తించలేక పోతున్నది. అందువలన ఐక్యరాజ్యసమితి వారు ప్రతి సంవత్సరం మార్చి నెల 8వ తేదీన 'అంతర్జాతీయ మహిళా దినోత్సవం' పేరుతో ప్రపంచ వ్యాప్తంగా ఉత్సవాన్ని నిర్వహించాలని నిర్ణయించి, మహిళా దినోత్సవాన్ని నిర్వహింపజేస్తున్నది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, బీహార్ రాష్ట్రాలలోని ఏపిమాస్ కార్యక్షేత్రాలలో ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వ హించి వివిద రూపాలలో మహిళలు పోషిస్తున్న విభిన్న పాత్రల గురించి చర్చించి తగిన విధంగా గౌరవించడం జరుగుచున్నది.

**ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మహిళా దినోత్సవాలు**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 26 మండలాలలో 28 రైతు ఉత్పత్తిదారు సంస్థలను ఏర్పాటు చేసి దాదాపు 16 వేల మంది సన్న, చిన్నకారు రైతులను సభ్యులుగా చేర్చి వారికి వివిధ రకాల పంట యజమాన్య పద్ధతులపై చైతన్యం కలిపించి పంటఖర్చులను తగ్గించే వివిధ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయుచున్నది. ఈ సభ్యులలో దాదాపు 40 శాతం మంది మహిళలు వున్నారు. మహిళా శక్తి సామర్థ్యాలను గుర్తించి వారిని గౌరవించాలన్న సదుద్దేశంతో 8.3.2023 తేది కురబలకోటలోను, 9.3.2023వ తేదీ మదనపల్లి లోను మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.

**కురబలకోటలో మహిళా దినోత్సవం:**

పశుగ్రాసం, ఆహారభద్రత సాధించడమే లక్ష్యంగా అన్నమయ్య జిల్లా కురబలకోట, వాల్మీకిపురం మండలాలలో ఏపిమాస్ సంస్థ "పాడి పంటలు" పేరుతోఒక పథకాన్ని అమలు చేస్తున్నది. ఈ రెండు మండలాల మహిళా రైతులతో కలసి కురబలకోటలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి పాడి పరిశ్రమ, చిరుధాన్యాల ఉత్పత్తిలో మహిళల పాత్రను కొనియాడారు. ఈ సమావేశములో ఉద్యానశాఖ అధికారులు శ్రీమతి లక్ష్మీప్రసన్న, శ్రీమతి తేజేస్విని, పోలీస్ అధికారి శ్రీమతి మంజుల, రైతు ఉత్పత్తిదారు సంస్థల అధ్యక్షులు శ్రీమతి సంధ్యారాణి, శ్రీమతి గణేష్ కుమారి మొదలగు వారితో పాటు దాదాపు 80 మంది రైతులు పాల్గొని వివిధ రంగాలలో మహిళల పాత్రను కొనియాడారు.

పోలీస్ అధికారిణి శ్రీమతి మంజుల మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దారుణాలను, మహిళా రక్షణకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏపిమాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వినాయకరెడ్డి మాట్లాడుతూ వివిధ రంగాలలో మహిళలు రాణిస్తున్న విషయాలను వివరించారు. కురబలకోట మండలంలో పూర్తిగా మహిళలతోనే రైతు ఉత్పత్తిదారు సంస్థను ఏర్పాటు చేసి మహిళలు కుడా అన్ని రంగాలలో రాణిస్తారని నిరూపణ అయిందని ప్రాజెక్ట్ మేనేజరు శ్రీ అబ్దుల్ ఖాదర్ తెలిపారు.

**మదనపల్లిలో మహిళా దినోత్సవం**

ఏపిమాస్ పని చేస్తున్న ఇతర మండలాలలోని రైతులతో కలసి 09.03.2023వ తేది మదనపల్లిలోని సి.ఎల్.ఆర్.సి ప్రాంగణంలో దాదాపు 120 మందితో మహిళా దినోత్సవాన్ని రంగవల్లులతో కనులపండువుగా నిర్వహించారు. ఈ సమావేశంలో మదనపల్లి వ్యవసాయ అధికారిణి శ్రీమతి ఝాన్సీ, రామసముద్రం పశువైద్య అధికారిణి డా. దివ్య మొదలగువారు ముఖ్య అతిధులుగా

క్షమాపణ చెప్పడం అంటే తప్పు చేసినట్టు ఒప్పుకోవడం కాకపోవచ్చు , స్నేహ బంధాన్ని గౌరవించడం కావచ్చు



హాజరై సమాజములో వివిధ రంగాలలో మహిళల పాత్రను, వారి త్యాగాలను కొనియాడారు.

మదనపల్లిలో జరిగిన సమావేశానికి మహిళలతో పాటు పురుషులు కూడా హాజరైన మహిళల గొప్పదనం గురించి తెలియజేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు, సి.టి.ఎం గ్రామ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ రెడ్డెప్ప మాట్లాడుతూ మహిళలు లేనిదే సమాజ మనుగడ లేదని అందువలన స్త్రీ పూజనీయురాలని కొనియాడారు. నిమ్మనపల్లి మండలం తవళం రైతు మిత్ర శ్రీ మంజునాథ, కొండయ్యగారిపల్లి రైతు మిత్ర శ్రీ శంకర్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబ అభివృద్ధిలో వారి శ్రీమతుల పాత్రలు వివరించారు. ఎం-టమాటో రైతు ఉత్పత్తిదారుల కంపెని సి.ఈ.ఓ శ్రీమతి మంజుల మాట్లాడుతూ వారి అభివృద్ధికి వారి తల్లి పడిన శ్రమను కొనియాడారు. వీరితో పాటు పద్మజ, అంబిక మొదలగు వారు స్త్రీ ప్రాధాన్యతను తెలియజేశారు.

2023 నినాదంలో తెలిపిన విధముగా అనేకమంది మహిళలు, పురుషులు నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పరిజ్ఞానములో మహిళల పాత్ర గురించి వారి అభిప్రాయాలు తెలియజేశారు.

**రంగవల్లులు – ఉపన్యాస పోటీలు :** ఈ కార్యక్రమం కొరకు మహిళలలో మరింత ఉత్సాహము నింపుటకు ఏపిమాస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ వినాయకరెడ్డి మహిళలతో రంగోలి, ఉపన్యాస పోటీలు నిర్వహించి, ఉత్తమప్రతిభ కనపరిచిన మొదటి ముగ్గురిని ఎంపిక చేసి వారికి బహుమానాలు అందజేశారు. ప్రారంభంలో కొంతమంది మహిళలు మాట్లాడటానికి సందేహించినప్పటికిని ఆ తరువాత వారే ముందుకు వచ్చి మేము మాట్లాడుతాము అంటూ 10 మంది మహిళలు ఈ సమాజంలో మహిళల పాత్ర ముఖ్యంగా వ్యవసాయంలో వారి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు మహిళలు మహిళా చైతన్య గీతాలు ఆలపించారు.

ఈ కార్యక్రమంలో ఏపిమాస్ సంస్థచే ఏర్పాటైన రైతు ఉత్పత్తిదారు సంస్థల కార్యవర్గ సభ్యులు, సిబ్బంది, ప్రభుత్వ అధికారులు మరియు ఏపిమాస్ అధికారులు పాల్గొని ఈ దినోత్సవమును విజయవంతం చేయడం జరిగింది.

## గుడిబండ, నల్లమడ మండలాలలో ...

**మా**ర్చి 8వ తేదీ న గుడిబండ, నల్లమడ మండల మహిళా సమాఖ్యలు, ఈ రెండు మండలాల రైతు సంఘాలు, ఏపిమాస్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏపిమాస్ కన్సల్టెంట్ శ్రీమతి కళామణి, డిఆర్‌డిఏ – పిడి, ఎల్ హెచ్ డి పి ఎం, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా మ్యూజికల్ చైర్స్, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సమావేశానికి దాదాపు 190 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## కనిగిరిలో ఘనంగా మహిళా దినోత్సవం

కనిగిరి మెప్మా కార్యాలయంలో ఏపీమాస్ నేతృత్వంలో నీరు పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ముందస్తుగా స్థానిక కార్యక్రమంలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు.

మెప్మా టీఎంసీ రఘు, ఏపీమాస్ కో-ఆర్డినేటర్ సత్యన్నారాయణ, వైకేపీ ఎం.జీవరత్నం, సీవోలు సురత్న, దీప్తి, చైతన్య, పట్టణ మహిళా సమాఖ్య కార్యదర్శి రాధమ్మ ఆర్పీలు పాల్గొన్నారు. రాధమ్మ, సీనియర్ ఆర్పీ ఎస్కే ఖాతూన్ బీ లను ఘనంగా సన్మానించారు. ■

# తెలంగాణాలో ఘనంగా మహిళా దినోత్సవం

– ఎల్.భవాని, రాణి కాంతాల, వి.ప్రగతి

**జి**హెచ్ఎంసి హైదరాబాద్‌లోని కార్వాన్ సర్కిల్ పరిధిలో ఏపిమాస్–ఐసిడిఎస్, హెల్త్, యుసిడి సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో స్వయం సహాయక బృందాల సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు , ఆశా వర్కర్లు 75 మంది, ఐసిడిఎస్, హెల్త్, యుసిడి అధికారులు, మహిళా పోలీస్, ఏపిమాస్ బృందం, ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రార్థనా గీతంతో వేడుకలు ప్రారంభమయ్యాయి, అనంతరం సామూహిక ఆటల పోటీలు మ్యూజికల్ చైర్ లెమన్, స్పూన్ వంటి సరదా ఆటలు నిర్వహించారు. విజేతలను ఎంపిక చేశారు. ఆ తర్వాత, 5 మంది ప్యానలిస్టులతో మహిళా సాధికారత అంశాల పైన ప్యానెల్ చర్చ జరిగింది.

వారు తమ అనుభవాలను, వారు చూసిన మహిళల విజయవంతమైన కేసు కథనాలను పంచుకొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. వారుచేసే ప్రతి పనిలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని మహిళలందరినీ ప్రేరేపించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. చివరిలో మహిళా సాధికారతను సాధించడానికి కమ్యూనిటీలో అందరిని ప్రేరేపించి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

**పరదాలు దాటి బయటికి వచ్చి ...**

అర్బన్ న్యూట్రిషన్ ప్రాజెక్ట్‌లో భాగంగా జిహెచ్ఎంసి ఏరియాలోని కార్వాన్ సర్కిల్‌లో ముస్లిం మహిళలు ఎలాంటి సామూహిక కార్యకలాపాల్లో అయినా పాల్గొనడానికి తమ ఇళ్ల నుండి బయటకు రావడం చాలా అరుదు. ఐసిడిఎస్,



ఆరోగ్య శాఖల సహకారంతో మొదటిసారిగా, ప్రాజెక్ట్ బృందం వారిని వారి ఇళ్ల నుండి బయటకు తీసుకు రావడంలో విజయం సాధించింది.

సామూహిక అన్నప్రాసన, సామూహిక సీమంతం వంటి కార్యక్రమాలను నిర్వహించడానికి, ప్రాజెక్ట్ బృందం పూర్తిగా ముస్లిం సామాజిక వర్గం అయిన ప్రాజెక్ట్ ప్రాంతంలోని గర్భిణులు మరియు, బాలింతలను బయటికి తీసుకువచ్చారు. ఆ ప్రాంతాల్లోని సామూహిక సీమంతాల కోసం 7 నెలల గర్భిణీలు, 7 నెలల శిశువు ఉన్న తల్లులు వారి అత్తలతో కలిసి కార్యక్రమాలకు హాజరు కావడం ఈ ప్రాజెక్ట్ జరుగు తున్న ప్రాంతాల్లో గొప్ప విజయం. దానికి తోడు ఆయా ప్రాంతాల్లోని ఇతర మతాల వారితో కలిసి సామూహికంగా



కాకుండా కార్యక్రమానికి హాజరైన మహిళా సభ్యులతో ఆటపాటలతో కోలాహలంతో జరిగింది.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జైకిసాన్ సంస్థ ప్రతినిధి శ్రీ సోమేశ్వర్‌రావు, వారి బృందం, ధరణి సభ్యులు, బోర్డు సభ్యులు, గ్రామ సంఘం సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఏపిమాస్ సంస్థ ప్రధాన కార్యాలయం నుండి శ్రీ మురళి జాజున, శ్రీ శ్రీనివాస్, కామారెడ్డి సిబ్బంది కుమారి అమృతరాణి కుమారి రచన పాల్గొన్నారు.

హాజరై కార్యక్రమాలను జరుపుకున్నారు. వారు తమ పిల్లలు ఈ కార్యక్రమం ద్వారా ఆశీర్వాదం పొందడం పట్ల చాలా సంతోషించారు. వాయనాలు అంది పుచ్చుకొని ప్రాజెక్ట్ బృందానికి సహకరించారు. ఆ స్లమ్ లోని ఒక మహిళా పోలీసు సామూహిక అన్నప్రాసన కార్య క్రమం చాలా ఉపయోగకరంగా ఉందని కొనియాడారు.

## ధరణి ఎఫ్.పి.ఓ.లో ...

– జి.శ్రీనివాస్

**కా**మారెడ్డి జిల్లాలోని సదాశివనగర్ మండలలోని ధరణి రైతు ఉత్పత్తిదారుల సంస్థ సభ్యులు 8 మార్చి 2023 నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని మల్లుపేట గ్రామపంచాయతి పరిధిలో అంబరాన్నంటిన సంబరాలతో పండుగ వాతావరణం తలపించేలా ఘనంగా జరుపుకున్నారు. పది పంచాయతీల నుండి దాదాపు 60 మంది మహిళా సభ్యులు, 20 మంది పురుషులు అంతా కలిపి దాదాపు 80 మంది సభ్యులు హాజరైనారు.

ముఖ్యంగా ఈ సంవత్సరం నినాదంలో భాగంగా "వినూత్న ఆవిష్కరణలు మరియు సాంకేతికతతో లింగ సమానత్వం" అను నినాదం గురించి వ్యక్తలు సంభాషించారు. ఒక చక్కని ప్రణాళిక తయారు చేసుకొని ప్రణాళిక ప్రకారం కార్యక్రమాన్ని కొన సాగించారు. కేవలం సంభాషణలే

## జమ్మికుంటలో మహిళా దినోత్సవం

జమ్మికుంట పాత మున్సిపల్ కార్యాలయంలో మహిళా అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటల పోటీలు, పాటలు వంటి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, మహిళా అభివృద్ధి సొసైటీ కో–ఆర్డినేటర్ రాజ్‌కుమార్ , సీఎల్ ఆర్పీలు మంజుల, జ్యోతిలతో పాటు ఆర్పీలు, సమాఖ్యల ఓబీలు, సంఘ సభ్యులు దితరులు పాల్గొన్నారు. ■



సమయం మించిపోలేదులే అనుకుంటూనే సమయం మించి పోవడం అసలు సమస్య

# 'ప్రజా సంస్థల సాధికారత' పై లయన్స్ సదస్సు

– డాక్టర్ వాసుదేవరెడ్డి & డాక్టర్ భార్గవి

'ప్రజా సంస్థల సాధికారత' అనే అంశంపై లయన్స్ క్లబ్ ప్రాంతీయ సమావేశం మార్చి 19వ తేదీన అన్నమయ్య జిల్లా, పీలేరులో జరిగింది. సుమారు 150 మంది లయన్స్, 20 మంది రైతులు, 30 ఇతర అతిథులు పాల్గొన్న ఈ సదస్సును లయన్ డిస్ట్రిక్ట్ 317ఇ రీజియన్–7 ఛైర్‌పర్సన్, ఏపిమాస్ పరిశోధనా విభాగం కన్సల్టెంట్ లయన్ డాక్టర్ కల్లూరి రాజారెడ్డి నిర్వహించారు. సదస్సును ఉద్దేశించి ఏపిమాస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ సి.యస్. రెడ్డి కీలకోపన్యాసం చేశారు.



లయన్ డాక్టర్ కె. రాజా రెడ్డి ప్రారంభోపన్యాసం చేస్తూ ప్రపంచంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సేవా సంస్థ అయిన 'లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ 'మేము సేవ చేస్తాం' అనే నినాదంతోగత 105 సంవత్సరాలుగా, సుమారు 14 లక్షల సభ్యులతో, 210 దేశాలలో మధుమేహం, ఆకలి ఉపశమనం, కంటి చూపు, పర్యావరణం, పిల్లలలో కాన్సర్, మహిళా సాధికారత తదితర అంశాలలో నిరుపేద వృద్ధులకు, మహిళలకు, చిన్న పిల్లలకు, సమాజంలోని నిమ్న వర్గాలకు తమ సేవా కార్యకలాపాల ద్వారా చేయూతనిచ్చి వారి సంక్షేమానికి, అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు.

లయన్స్ క్లబ్స్ చేస్తున్న సేవా కార్యక్రమాల గురించిన సమాచారాన్ని, విశేషాలను ఇతర క్లబ్బులతో పంచుకోవడం, వివిధ స్థాయిలలో లయన్స్ కార్యకలాపాల పట్ల సభ్యులలో అవగాహన కల్పించడం, అట్టడుగు స్థాయిలో పని చేస్తున్న ప్రజా సంస్థల మధ్య భాగస్వామ్యాన్ని, అవగాహనను పెంపొందించి మరిన్ని నాణ్యమైన సేవలను అందించడమే ప్రాంతీయ సమావేశాల లక్ష్యాలుగా శ్రీ రాజారెడ్డి వివరించారు. రీజియన్–7 లో గత పదినెలలలో 10 లయన్స్ క్లబ్స్ 280 సేవా కార్యక్రమాలను 42 లక్షల రూపాయలతో సుమారు 48,000మందికి ప్రత్యక్షంగా లబ్ధి చేకూర్చేవిధంగా నిర్వహించారని తెలియజేశారు.




కీలకోపన్యాసకులు, ఏపిమాస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ సి.యస్.రెడ్డి సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ, స్వయం సహాయ ఉద్యమం ద్వారా మహిళలు సంఘాలుగా, సమాఖ్యలుగా ఏర్పడి, పొదుపులను చేసుకుంటూ, తద్వారా బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో రుణాలను పొంది, జీవనోపాధులను మెరుగుపరచుకుంటూ, కొత్త జీవనోపాధులను ఏర్పాటు చేసుకుంటూ, పేదరిక నిర్మూలనలో, మహిళా సాధికార సాధనలో కీలక భూమిక పోషిస్తున్నారని సోదాహరణంగా వివరించారు.

అలాగే గత 5–6 సంవత్సరాలుగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు రైతు ఉత్పత్తిదారుల సంస్థలను (ఎఫ్ పి ఓలను) ఏర్పాటు చేసి, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుండడంతో రైతులు సేంద్రియ వ్యవసాయం పట్ల ఆకర్షితులవుతున్నారని, వ్యవసాయ ముడిసరుకులను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ, ఉత్పత్తులకు లాభసాటి ధరలను పొందడంలో ఎఫ్ పి ఓలు (రైతు ఉత్పత్తిదారుల సంస్థలు) ముఖ్య పాత్రను పోషిస్తున్నాయని, రసాయన క్రిమిసంహారక మందుల వాడకం

దేని ప్రత్యేకత దానిదే, అన్నిటికీ ఒకే కొలమానం కుదరదు; చెట్టెక్కలేదని సింహం పనికిమాలినదంటే ఎలా?




లేనందున రైతులు రోగాల బారిన పడడం తగ్గిందని తెలియజేశారు.

'అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం' సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్రమోదీ ప్రసంగాన్ని గుర్తు చేస్తూ చిరుధాన్య పంటలు, ప్రజల ఆరోగ్యము, సేంద్రియ వ్యవసాయం, పర్యావరణ ప్రాముఖ్యతల గురించి తెలియజేశారు. లయన్స్ క్లబ్స్, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు, మహిళా సమాఖ్యల సంయుక్త భాగస్వామ్యంతో పేద రైతులకు, మహిళలకు మరిన్ని నాణ్యమైన సేవా కార్యక్రమాలను చేపట్టవచ్చునని, అందుకు తమ వంతు సహకారాన్ని అందించడానికి తాము ఎప్పుడూ సిద్ధమని తెలియజేశారు.

ముఖ్య అతిధి లయన్ వి.వి. కృష్ణారెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో లయన్స్ క్లబ్స్ శాశ్వత ప్రాజెక్టుల నిర్వహణ ఆవశ్యకతను, ప్రాముఖ్యతను లయన్స్ క్లబ్ పుంగనూరు నోబెల్ డయాలసిస్ సెంటర్, లయన్స్ క్లబ్ మదనపల్లి కంటి వైద్యశాల, యస్.ఆర్. ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్, లయన్ వృద్ధుల ఆశ్రమాలు, లయన్ విద్యాసంస్థల ఏర్పాటు, యితం అవి చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. మాజీ గవర్నర్లు లయన్ విజయ భాస్కరరెడ్డి, లయన్ భక్తవత్సలరెడ్డి కోరిక మేరకు లయన్ వి.వి. కృష్ణారెడ్డి ప్రతిష్టాత్మక లయన్స్ అంతర్జాతీయ చిహ్నాన్ని అలంకరించగా లయన్స్ క్లబ్ ఆఫ కలికిరి సభ్యుడుగా శ్రీ సి.యస్.రెడ్డి లయన్స్ సేవా కుటుంబంలో చేరారు.

ప్రాంతీయ సమావేశ లక్ష్యాలను దృష్టిలో వుంచుకొని, డిస్ట్రిక్ట్ 317ఇ రీజియన్-7 లో ఏపిమాస్, రాస్ సంస్థలు ఏర్పాటు చేసిన 11 రైతు ఉత్పత్తిదారుల సంస్థల అధ్యక్షులను సమావేశానికి ఆహ్వానించారు. వారు చేస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగా రీజియన్ ఛైర్ పర్సన్ లయన్ డాక్టర్ కె. రాజా రెడ్డి, కీలకోపన్యాసకులు శ్రీ టి. చంద్రశేఖర్ రెడ్డి, ముఖ్య అతిధి మాజీ అంతర్జాతీయ సంచాలకులు, ప్రస్తుత సి.యస్.ఆర్. దక్షిణ భారత రాయబారి లయన్ వి.వి. కృష్ణారెడ్డి, మాజీ జిల్లా గవర్నర్లు లయన్ భానుమూర్తి రెడ్డి, లయన్ భక్తవత్సలరెడ్డి, లయన్ విజయభాస్కరరెడ్డి రైతు ఉత్పత్తుల సంస్థల అధ్యక్షులకు జ్ఞాపికలను బహూకరించారు.

చిత్తూరు జిల్లా ఉద్యానవన అధికారి శ్రీ డి. మధుసూదన రెడ్డి శుభాభినందనలతో అందచేసిన 30,000 రూపాయల విలువచేసే ఫ్రూట్ ఫ్లై ట్రాప్‌లను పెస్టిసైడ్ ప్రొటెక్షన్ దుస్తులను గౌరవ అతిధులు రైతులకు అందజేశారు. ఏపిమాస్ ప్రాజెక్ట్ మేనేజర్లు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ భార్గవి వాటిని ఏవిధంగా ఉపయోగించాలో రైతులకు ప్రదర్శించి చూపారు. తమకు నూతన ఆవిష్కరణలను పరిచయం చేసి, అందచేసినందుకు రైతులు తమ ఆనందాన్ని పంచుకొని, ధన్యవాదాలు తెలిపారు.

భవిష్యత్తులో లయన్స్ క్లబ్స్, రైతు ఉత్పత్తి దారుల సంస్థలు శాశ్వత భాగస్వామ్య ప్రాతిపదికన ఒకరికి మరొకరు తమ కార్య కలాపాలలో సహాయం, సహకారాలను




యిచ్చి పుచ్చుకొని, శాశ్వత ప్రాజెక్టులకు కార్పొరేట్ సంస్థల నుండి నిధులను సమీకరించుకొని, అవకాశాలను అందిపుచ్చుకొని, తాము పురోగమిస్తూ, బడుగు, బలహీన వర్గాలకు మరిన్ని నాణ్యమైన సేవలను అందించాలని కీలకోపన్యాసకులు, ముఖ్య అతిధి, గౌరవ అతిధులు పలువురు ఇతర వక్తలు సభ్యులకు సూచించారు. ■

నీవు చేయవలసింది నీ సవాళ్లను పరిమితం చేసుకోవడం కాదు, నీ పరిమితులను సవాలు చేయడం

# తల్లిపాలు ప్రేమ, వాత్సల్యాల జీవామృతం !

– వి. ప్రగతి (మెంటర్)

హైదరాబాద్‌లో లక్డికపూల్‌లోని నీలోఫర్ ఆసుపత్రిలోని ధాత్రి ఫౌండేషన్ వారి తల్లి పాల బ్యాంక్‌కి ఏపిమాస్ ప్రాజెక్ట్ బృందం, స్వయం సహాయక బృందాల మహిళలు కలిసి అవగాహన పర్యటనగా వెళ్ళి, అక్కడ సిబ్బంది ద్వారా, ప్రత్యక్షంగాచూసి చాలా విషయాలు తెలుసుకోవడం జరిగింది. వారు బాలింతలు తమ పాలను ఇతరుల సంతానానికి విరాళంగా ఇచ్చే కార్యక్రమాన్ని ప్రోత్సహించి నిర్వహిస్తున్నారు.

బాలింతలు విరాళంగా ఇచ్చిన పాలను సేకరించడం, శోధించడం, శుద్ధి చేయడం, నిలువ వుంచడం వంటి సేవలను అందిస్తారు. ఈ పాల బ్యాంకు వారి పిల్లలకు సొంతంగా తల్లి పాలను సరఫరా చేయలేని స్థితిలో ఉన్న తల్లులకు ఒక పరిష్కారాన్ని అందిస్తుంది.




తల్లి పాలను నిల్వ చేయడానికి వారు ఉపయోగిస్తున్న యంత్రాంగాలు మరియు నిల్వ పద్ధతుల గురించి చాలా నేర్చుకోవడం జరిగింది. వారు 6 నెలల వయస్సు వరకు పిల్లలకు తల్లి పాలు మాత్రమే పట్టడం వల్ల కలిగే ప్రయోజనాలపై బాలింతలకు కౌన్సెలింగ్ అందిస్తారు. వారే స్వయంగా తల్లి పాలు తీసుకోలేని శిశువులకు పాలనుదానం చేసేలా ప్రోత్సహిస్తారు

తమ బిడ్డకు సరిపడా తల్లి పాలను ఉత్పత్తి చేసి తినిపించగల బాలింతలు స్వచ్ఛందంగా పాల బ్యాంక్‌కు వచ్చి పాలను ఇస్తారు. వాటిని ఫ్రీజర్‌లో పెట్టి నిల్వ ఉంచుతారు. అలా స్తంభింపచేసిన పాలను అవసరాన్ని బట్టి బయటకు తీసి క్రిమిరహిత పద్ధతిలో గది ఉష్ణోగ్రతకు కరిగించి, అవసరమైన శిశువులకు అందేలా చేస్తారు.

నియోనాటల్ ఇన్ఫాంట్ కేర్ యూనిట్ (ఎన్ఐసియు) వార్డులోకి ప్రాజెక్ట్ బృందాన్ని మరియు స్వయం సహాయక బృందాల మహిళలను తీసుకెళ్లడంతో అక్కడ పాలిచ్చే తల్లులు, పిల్లల్ని ప్రత్యక్షంగా చూసి తల్లి సంరక్షణ ప్రాముఖ్యత గురించి కూడా తెలుసుకున్నారు.

అక్కడికి ప్రాజెక్ట్ బృందంతో పాటు తీసుకెళ్ళిన స్వయం సహాయక బృందం సభ్యులు తల్లిపాలు ఇవ్వడం పాలు రాకుండా ఉండడం వల్లనో, ఇంకా వేరే కారణాల వల్లనో తల్లికి అవసరం అనిపించకపోయినా అది బిడ్డకి కేవలం ఆకలి తీరడానికే కాకుండా తల్లితో భావోద్వేగ అనుబంధం ఏర్పడడానికి తోడ్పడుతుంది అని అభిప్రాయపడ్డారు.

అంతేకాకుండా ఇలాంటి ప్రదేశాన్ని సందర్శించడం వాళ్ళకి ఇదే మొదటిసారి అని, ఇలాంటి అవకాశాలు ఏపిమాస్ వారు కల్పిస్తే వాళ్ళు ఇంకా ఎన్నో కొత్త విషయాలు తెలుసుకొని వాళ్ళ స్లమ్స్ లో అందరికి తెలియజేయడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు

ఈ నేర్చుకున్న విషయాలన్నింటిని ప్రాజెక్ట్‌లో భాగంగా స్లమ్స్‌లో అందరికి తెలియజేసేలా కృషి చేస్తామని, ప్రాజెక్ట్‌లో భాగంగా ముందుకు తీసుకెళ్తామని ప్రాజెక్ట్ బృందం వెల్లడించారు. ■

# తెలంగాణాలో ఏపిమాస్, నాబార్డ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు!























ఒకరిని అంచనావేయడం వల్ల వారెలాంటివారో తెలిసే కంటె నీవెలాంటివాడివో నీకు తెలుస్తుంది.

# ఆంధ్రప్రదేశ్‌లో ఏపిమాస్, నాబార్డ్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు!


















# వెదురుతో ఎన్నెన్నో గృహాలంకరణ కళాకృతులు !

*తొమ్మిదో తరగతి వరకే చదువుకున్న భాగ్యలక్ష్మమ్మకు నిత్యనూతనత్వాన్ని బోధించే 'ఛేంజ్ మేనేజ్‌మెంట్' పాఠాలు ఎలా తెలిశాయో! వెదురును చాపలు, బుట్టల తయారీకే పరిమితం చేయకుండా... ఇంటీరియర్ డెకొరేషన్లో భాగం చేసింది. వ్యాపారాన్ని ఆన్‌లైన్‌కూ విస్తరించింది.*



**భాగ్యలక్ష్మమ్మ** స్వస్థలం నారాయణపేట జిల్లా కొల్లంపల్లి, అడవుల్లో దొరికే వెదురే ఆ కుటుంబానికి ఉపాధి. బాల్యంలో వెదురు బద్దలతో ఆడుకునేది. ఇష్టమైనట్టు మలుచుకునేది. తను తొమ్మిదో తరగతి వరకు చదివింది. బడికెళ్తూనే చేటలు, బుట్టలు తయారుచేస్తూ కుటుంటానికి ఆసరా ఇచ్చింది. పెండ్లి తర్వాత.. అత్తింటికి అండగా నిలబడింది. భర్త ప్రోత్సాహంతో పదో తరగతి పూర్తి చేసింది. కొల్లాపూర్ అటవీ ప్రాంతం నుంచి వచ్చే వెదురును కొనుగోలు చేయడం.. భర్త శివకుమార్‌తో కలిసి చాపలు, చేటలు, బుట్టలు అల్లి వారాంతపు సంతల్లో విక్రయించడం ఆమె వ్యాపకం. ఆ కొద్దిపాటి ఆదాయంతో జీవితాన్ని వెళ్లదీయడం భారంగా అనిపించేది. అప్పుడే కొత్తగా ఏదైనా చేయాలనే ఆలోచన వచ్చింది. వెంటనే, వెదురుతో ప్రయోగాలు మొదలుపెట్టింది. ఆ సృజన చూసి డీఆర్‌డీవో అధికారులు హస్తకళల దిశగా ప్రోత్సహించారు. ఇదే లక్ష్మమ్మ జీవితాన్ని మలుపు తిప్పింది. వెదురు అలంకరణ వస్తువులను బహుమతిగా ఇవ్వడం ఓ ట్రెండ్‌గా మారడాన్ని గమనిం చింది ఆమె. నారాయణపేట, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలకు ఏ ప్రముఖులు వచ్చినా భాగ్యలక్ష్మమ్మ తయారు చేసిన వెదురు వస్తువులనే జ్ఞాపికగా ఇచ్చేవారు. మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత తదితరులకు సైతం ఆ కళారూపాలు అందాయి. భాగ్యలక్ష్మి అభిమానుల్లో సెలెబ్రిటీలు కూడా ఉన్నారు. దీంతో ఆర్డర్లు పెరిగాయి.



గృహాలంకరణ వస్తువులు, ఆటబొమ్మలు, ఆమె చేతితో ఏం తయారు చేసినా ఇట్టే అమ్ముడయ్యేవి. దీంతో వ్యాపార విస్తరణ కోసం రూ. 10 లక్షల రుణం తీసుకున్నది. 'భాగ్యలక్ష్మి హ్యాండీక్రాఫ్ట్స్' పేరుతో ఐదేళ్ల క్రితం ఓ సంస్థను ప్రారంభించింది. వ్యాపారం దినదినాభివృద్ధి చెందింది. ప్రస్తుతం భాగ్యలక్ష్మమ్మ నెలకు రూ. 70 వేల వరకూ సంపాదిస్తున్నది. కొంతమందికి ఉపాధి కల్పిస్తున్నది.

**ఇంటీరియర్లోనూ..**

ఇంటీరియర్ డెకొరేషన్లో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వెదురును వాడుతున్నారు. వెదురు ప్యానల్స్‌ను పైకప్పుగా, వెదురు తడికెలను పార్టిషన్‌లా ఏర్పాటు చేసుకుంటున్నారు. రెస్టారెంట్ల డిజైనింగ్‌లోనూ వెదురు ప్రాధాన్యం పెరిగింది. ఈ క్రమంలో ఫ్లోరింగ్‌తో పాటు తలుపులు, ఫర్నిచర్, అల్మారాలు, కుర్చీలు, టేబుళ్లు, సోఫాసెట్లు... ఇలా అభిరుచులకు తగ్గట్టుగా రకరకాల అలంకరణ వస్తువులు తయారవుతున్నాయి. వెదురు వస్తువుల నిర్వహణ చాలా తేలిక. అప్పుడప్పుడూ తడిగుడ్డతో

పరుషమైన మాటలే కాదు, పెదవి విప్పని మౌనం కూడా మనసును ముక్కలు చేయవచ్చు



తుడిస్తే సరిపోతుంది. ఆరునెలలకోసారి వార్నిష్ వేయిస్తే కొత్త మెరుపు వచ్చేస్తుంది. మరమ్మతుల ఖర్చే ఉండదు. ఈ డిమాండును అందిపుచ్చుకోవడంతో భాగ్యలక్ష్మమ్మ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతున్నది.

**పిల్లలను చదివిస్తూ...**

ఇప్పుడు, బాగ్యలక్ష్మమ్మ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకున్నది. పిల్లలకు మంచి చదువులు చెప్పిస్తున్నారు.

### బిజినెస్ టెక్నిక్ నేర్చింది...

**బి**జినెస్ టెక్నిక్స్ కోసం మా ఆయనతో కలిసి ఏడాది క్రితం 'వీ హబ్'ను సంప్రదించాను. వ్యాపార విస్తరణ ప్రణాళికలపై అవగాహన కల్పించారు. 'వీ హబ్' అందించిన సహకారం నన్ను సరికొత్త మార్గంలో తీసుకెళ్తున్నది.

– కోస్కి భాగ్యలక్ష్మమ్మ

ముగ్గురు కొడుకులూ ప్రయోజకులే. పెద్దవాడు నవీన్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్. రెండో బిడ్డ ప్రవీణ్ ఎంబీయే చేస్తున్నాడు. చిన్నబ్బాయి తరుణ్ ఆదిలాబాద్ రిమ్స్‌లో ఎంబీబీఎస్ ఫైనలియర్ చదువుతున్నాడు. సెలవుల్లో ఇంటికి వచ్చినప్పుడు ముగ్గురూ వృత్తి పనుల్లో తల్లిదండ్రులకు సాయం అందిస్తారు.



"ప్రస్తుతం అస్సాం నుంచి వెదురు దిగుమతి చేసుకుంటున్నాం. మా కళారూపాలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. ఆన్‌లైన్‌లోనూ ఆర్డర్లు వస్తున్నాయి. మరిన్ని కొత్త డిజైన్లను అందించే ప్రయత్నం చేస్తున్నాం' అని వివరిస్తారు భాగ్యలక్ష్మమ్మ. ■

# మహిళలకు ముందస్తు క్యాన్సర్ స్క్రీనింగ్

**భా**రతదేశంలో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ భారతీయ మహిళల్లో అత్యంత సాధారణ క్యాన్సర్. ప్రజల్లో దీనిమీద అవగాహన స్థాయిలు చాలా తక్కువగా ఉన్నాయి. భారతదేశంలో, ప్రతి సంవత్సరం 1.3 మిలియన్లకు పైగా కొత్త క్యాన్సర్ కేసులు, 8.5 లక్షల కంటే ఎక్కువ మరణాలు సంభవిస్తాయని ఒక అంచనా. రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ ప్రధాన ఆరోగ్య విపత్తులుగా గుర్తించబడ్డాయి. రెండూ మన ఆర్థిక వ్యవస్థ, శారీరక, మానసిక ఆరోగ్యంపై దీర్ఘకాలిక పరిణామాలను కలిగి ఉన్నాయి.

క్యాన్సర్ అనేది అధిక వ్యయంతో కూడుకున్న వ్యాధి. క్యాన్సర్ చికిత్సకోసం ఆర్థిక సహాయం చేసే సగటు భారతీయ



కుటుంబాలకు రుణాలు తీసుకోవడం, ఆస్తులను విక్రయించడం, స్నేహితులు, బంధువుల నుండి విరాళాలు ఇవ్వడం వంటివి ఆందోళన కలిగిస్తున్నాయి.

అవగాహన లేమి, తక్కువ అక్షరాస్యత స్థాయి, సామాజిక అసమానత, పేదరికం వంటి అనేక అంశాలు భారతదేశంలో పెరుగుతున్న క్యాన్సర్ కేసులకు ప్రధానంగా కారణమవుతాయి. భారతదేశంలోని మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అగ్రస్థానంలో ఉంది. గర్భాశయ క్యాన్సర్ రెండవ అత్యంత సాధారణ క్యాన్సర్. ఏది ఏమైనప్పటికీ, క్యాన్సర్ ప్రారంభ సంకేతాలు, లక్షణాల గురించి, ముందస్తుగా గుర్తించడం ముఖ్యం.

సాధారణ ఆరోగ్య సంరక్షణలో ముఖ్యమైన భాగం క్యాన్సర్ స్క్రీనింగ్. ప్రాణాంతక కణాలు శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించకముందే క్యాన్సర్‌ను గుర్తించడం, శరీరం నుండి పూర్తిగా నిర్మూలించడం ద్వారా క్యాన్సర్‌ను మనుగడ సాగించడానికి ఇది ఉత్తమ పద్ధతి. అయితే, దీనికి విరుద్ధంగా, చాలా మంది భారతీయ మహిళలకు రెగ్యులర్ స్క్రీనింగ్‌ల ప్రాముఖ్యత గురించి తెలియదు, ఇది రోగ నిర్ధారణ, ఆలస్యంగా చికిత్సకు దారి తీస్తుంది.

### స్క్రీనింగ్ పద్ధతులు అభివృద్ధి చెందాయి

అదేవిధంగా, లక్షణరహిత దశలో గర్భాశయ క్యాన్సర్ అధిక ప్రమాద జన్యురూపాలను గుర్తించడానికి హెచ్‌పివి డిఎన్ఎ పరీక్ష అత్యంత ప్రభావవంతమైన మార్గం. అనేక సంవత్సరాలుగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ)తో సహా అనేక ఏజెన్సీలు, చికిత్స అత్యంత ప్రభావవంతంగా ఉన్నప్పుడు మనుగడ రేటు ఎక్కువగా ఉన్నప్పుడు, క్యాన్సర్‌కు ముందు కణాలను నిర్ధారించడానికి, చికిత్స చేయడానికి ప్రాథమిక స్క్రీనింగ్ ప్రాముఖ్యతను చెప్పాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2030 నాటికి గర్భాశయ క్యాన్సర్ నిర్మూలన కోసం 90:70:90 ప్రపంచ వ్యూహంలో భాగంగా స్క్రీనింగ్ ఆవశ్యకతను ఎస్‌డిజి లక్ష్యాలను సాధించడానికి అవసరమని కూడా సూచించింది. ■

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

**భీ**మినిలోని భారతమాత మండల సమాఖ్య కార్యాలయంలో మహిళా అభివృద్ధి సొసైటీ ఆధ్వర్యంలో పారిశుధ్యం, పరిశుభ్రత అంశాలపై మహిళలు, వీవోఏలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ కె. శ్రీనివాస్, మహిళా అభివృద్ధి సొసైటీ రీజనల్ కో ఆర్డినేటర్ బ్రహ్మచారి, ఎంఅండ్‌డీ లీడ్ దేవన్, ఏపీఎం ప్రకాశ్‌గౌడ్, సీసీలు పొట్లపల్లి రమేశ్, శోభ, వసంత్, వీవోఏలు పాల్గొన్నారు. ■

# మహిళల్లో గర్భధారణకు చేటుచేసే ఐదు అంశాలు !

ప్రస్తుత కాలంలో చాలామంది మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల్లో పిసిఓయస్ ఒకటి. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్‌గా పిలిచే ఈ సమస్య మహిళల్లో ఆండ్రోజన్, ఇన్సులిన్, ప్రొజెస్టెరాన్ అనే మూడు హార్మోన్లను ప్రభావితం చేస్తుంది. ఈ కారణంగా మహిళలకు గర్భం ధరించే అవకాశాన్ని తగ్గిస్తుంది. అయితే మహిళలు చేసే అయిదు పనులు కారణంగానే ఈ పిసిఓయస్ సమస్య వస్తోంది. ఈ విషయం చాలామందికి షాకింగ్‌గా అనిపిస్తుంది కానీ అదే నిజం. తెలిసీ తెలియక రోజూ చేసే ఆ పనుల గురించి తెలుసుకుని వాటిని అవాయిడ్ చేస్తే ఈ సమస్య మందులతో పనిలేకుండా మెల్లిగా తగ్గిపోతుంది.. ఇంతకూ ఆ పనులేంటంటే..

**ఆహారంలో కొవ్వులు..**

తీసుకునే ఆహారంలో కొవ్వులు లేకపోతే శరీరంలో హార్మోన్ల ఉత్పత్తి తగినంత జరగదు. శరీరంలో సరైన మోతాదులో హార్మోన్లు లేకపోతే అవి పిసిఓయస్ సమస్యకు దారితీస్తాయి. నాణ్యమైన కొవ్వులు కలిగిన ఆహారం తీసుకోకపోవడం అందరూ చేస్తున్న తప్పు.

**గర్భనిరోధక మాత్రలు వాడటం**

ఇప్పటికాలం అమ్మాయిలు పెళ్ళయ్యాక తొందరగా గర్భవతులవడానికి ఇష్టపడటం లేదు. ఈ కారణంగా గర్భం దాల్చకుండా టాబ్లెట్లు వాడుతుంటారు. ఈ టాబ్లెట్లు వాడినన్ని రోజులు వారికి ఎలాంటి సమస్య ఉండదు. కానీ ఇవి వాడటం ఆపేశాక శరీరంలో ఆండ్రోజన్ హార్మోన్ చాలా మొత్తంలో పెరుగుతుంది. అంతేకాకుండా పిట్యూటరీ గ్రంధి, అండాశయాల మధ్య సంబంధాన్ని తగ్గిస్తుంది. అందుకే గర్భనిరోధక మాత్రలు వాడిన చాలామంది మహిళలు పిసిఓయస్ బారిన పడుతున్నారు.

**టెన్షన్..**

ఇప్పట్లో జీవితాలు చాలావరకు ఒత్తిడితో కూడుకున్నవే.. చిన్నచిన్న సమస్యలు వచ్చినా బెంబేలు పడిపోతారు. కారణాలు ఏవైనా సరే.. టెన్షన్ పడటం మామూలైపోయింది. ఈ టెన్షన్ వల్ల కార్టిసాల్ హార్మోన్ డిహెచ్ఇఎ స్రావాన్ని పెంచుతుంది. ఈ స్రావాలు పెరిగితే పిసిఓయస్ సమస్య వస్తుంది.

**నిద్రలేమి..**

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే మంచి నిద్ర అవసరం. నిద్ర గొప్ప ఔషదంగా పని చేస్తుంది. నిద్ర సరిగా లేకపోతే పేగు ఆరోగ్యం దెబ్బతిని అక్కడ మంట ఏర్పడుతుంది. ఇది హార్మోన్ల అసమతుల్యతకు దారితీస్తుంది. హార్మోన్లు అస్తవ్యస్తమైనప్పుడు పిసిఓయస్ సమస్య వస్తుంది.

**బేకరి ఫుడ్స్ తినడం..**

అమ్మాయిలకు కేకులు, బేకరీ ఫుడ్స్ అంటే ఇష్టం. అయితే ఈ ఫుడ్ తయారీలో శుద్ధిచేసిన పిండిగా పిలిచే మైదా వాడతారు. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయి పెరిగినప్పుడు ప్యాంక్రియాస్ నుండి ఇన్సులిన్ స్రవిస్తుంది. బేక్ చేసిన ఆహారాన్ని పదే పదే తీసుకోవడం వల్ల ఇలా ఇన్సులిన్ స్రవించే ప్రాసెస్ కూడా పదే పదే జరిగుతుంది. అది పిసిఓయస్ సమస్యకు దారి తీస్తుంది. ■

## లక్ష ఎకరాల్లో పంట నష్టం

**తె**లంగాణ **రా**ష్ట్రంలో కురిసిన అకాల వర్షాలు, వడగళ్లు అన్నదాతలను నిండా ముంచాయి. తెలంగాణలో సుమారు లక్ష ఎకరాల్లో పంటలను దెబ్బతిన్నాయి. ఉమ్మడి రంగారెడ్డి, నల్గొండ, మెదక్, వరంగల్, ఖమ్మం, జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరి, మామిడి, నిమ్మ, బత్తాయి, పుచ్చ టమాటా, బీరకాయ, మొక్కజొన్న, పచ్చిమిర్చి, బొబ్బర్లు, మినుము పంటలకు భారీ నష్టం వాటిల్లింది. మామిడి, బత్తాయి, నిమ్మ తోటల్లో పిందెలు, కాయలు రాలిపోయాయి. ■

చుట్టూ చూడగలిగినవారు కలలు కంటారు, తమ గుండె లోతులు చూడగలిగినవారు మేల్కొంటారు

# ఆవుపేడతో ఎన్నెన్నో నిత్యావసర ఉత్పత్తులు !

**ఆ**వు సాధుజంతువు. భారతీయులకు ఎంతో పవిత్రమైన జంతువు. ఆవు విసర్జితాలను (మల మూత్రాలను) కూడా తీర్థంగా సేవించడం, యజ్ఞ యాగాది క్రతువులలో ఉపయోగించడం యిక్కడి సంప్రదాయం. ఆవు పంచితంగా పిలిచే ఆవు మూత్రానికి, ఆవుపేడకు అనేక రోగాలను నయంచేసే శక్తి వున్నదని, పైగా సూర్యుని నుంచి వచ్చే హానికారకమైన అతి నీలలోహిత కిరణాల దుష్ప్రభావాన్ని సైతం నివారించగలిగే శక్తి వీటికి వున్నదని పరిశోధనలు నిరూపించాయి. అయితే, కేవలం పవిత్రత, ఆరోగ్య సంరక్షణే కాకుండా ఆవు పేడను అనేక నిత్యావసరాలకుకూడా వినియోగించవచ్చునట! అ విశేషాలను తెలుసుకుందాం.



**ఆవు పేడతో అగరబత్తీలు**

ఆవు పేడతో తయారు చేసిన అగరబత్తీలకు రోజురోజుకీ డిమాండ్ పెరుగుతోంది. పూజలు, ఇతర మతపరమైన కార్యక్రమాల్లో ఆవు పేడతో చేసిన అగరబత్తీలను ఉపయోగించడం శుభమని నమ్ముతారు. 10 కేజీల ఆవు పేడ, 5కేజీల కలప పొడి, అరకేజీ చందనం, 10 కర్పూరాలు, 250 గ్రాముల ఆవాల పిండి, తగినంత ఆవు మూత్రాన్ని ఉపయోగించి అగర ఒత్తులను తయారు చేస్తారు.

**ఆవు పేడతో కుండలు**

ఈ కుండల ప్రత్యేకత ఏంటంటే.. వీటిలో మట్టిని నింపి మొక్కలు నాటుకోవచ్చు. ఒకవేళ కొద్ది రోజులకు కుండ



పగిలిపోతే బయట పడేయకుండా అక్కడే భూమిలో పాతి పెట్టొచ్చు. కొన్ని రోజులకు అవి భూమిలో కలిసిపోతాయి.

సహజమైన, స్వచ్ఛమైన ఆవు మూత్రంతో ఈ కుండలను తయారు చేయడం వల్ల ఇందులో విత్తనాలు బాగా మొలుస్తాయి. లేత వేర్లు కుండకు నలువైపులా, అడుగు భాగానికి సులభంగా చొచ్చుకొని పోతాయి. గాలి బాగా తగిలి వేర్లు విస్తరిస్తాయి.

**ఆవు పేడ ప్రమిదలు**

పేదలు 100 శాతం సహజమైన, పర్యావరణ అనుకూల ఉత్పత్తులు. ఈ ప్రమిదలను ఒక్కసారి ఉపయోగించడానికి తయారు చేస్తారు. నెయ్యి లేదా నూనెనుసులభంగా గ్రహిస్తాయి. వీటిని పారవేసినా నేల కలుషితం కాదు.



ఆవు పేడ ప్రమిదలను ఆవు పేడ, మట్టితో తయారు చేస్తారు. వీటికి పర్యావరణాన్ని శుభ్రం చేసే శక్తి ఉంటుంది. వీటి నుంచి వెలువడే ఎనర్జీస్ మీ మానసిక స్థితిని మార్చగలవు.

**ఆవు పేడతో పేపర్**

మన దేశంలోని చాలా ప్రాంతాల్లో ప్లాస్టిక్‌పై నిషేధం ఉంది. ప్లాస్టిక్ స్థానంలో పేపర్‌ను ఉపయోగించడం వల్ల



చెట్లు తగ్గిపోతాయనే వాదన ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఆవుపేడతో తయారైన పేపర్లు ఉత్తమ పరిష్కారం.

ఇండస్ట్రియల్ ప్యాకింగ్ పేపర్, సాధారణ పేపర్ తయారుచేయడానికి ఆవు పేడ గుజ్జు సరిగ్గా సరిపోతుంది. దీన్ని వాషింగ్ మెటీరియల్, డీవాటరింగ్, స్టీమింగ్, పల్పింగ్ వంటి దశల్లో ఉత్పత్తి చేస్తారు.



**ఆవుపేడతో చెక్క**

మొదట ఆవు పేడ, గడ్డి (లేదా ఏవైనా వ్యవసాయ వ్యర్థాలు)ని మెషీన్లో ఉండే తొట్టిలో వేస్తారు. ఈ మెషీన్ ఉండే మెకానిజం ఆ మిశ్రమాన్ని బాగా మిక్స్ చేసి, కుదించి, ఘన రూపంలో బయటకు పంపిస్తుంది.

ఆవుపేడతో తయారైన చెక్క ఇతరవాటి మాదిరి కాకుండా ఎక్కువసేపు కాలుతుంది. ఇది కొంచెం గుల్లగా ఉండటం వల్ల ఆక్సిజన్ ఎక్కువగా ప్రసరించి, ప్రకాశ వంతంగా మండుతుంది.



**ఆవు పేడతో సబ్బు**

ఆవుపేడతో తయారైన సబ్బుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. సోరియాసిస్, మొటిమలు, ఇతర అన్ని ప్రధాన చర్మ సమస్యలపై ప్రభావవంతంగా పనిచేస్తుంది. శరీర దుర్వాసన, వేడి, ఇతర చర్మ వ్యాధులను తొలగిస్తుంది.

**ఆవు పేడ పిడక**

ఆవు పేడ పిడకలకు భారత మార్కెట్లో డిమాండ్ వేగంగా పెరుగుతోంది. వీటిని మంటల్లో కాల్చడం వల్ల గాలి స్వచ్ఛమవుతుందని నమ్ముతారు. కాలుష్యాన్ని నిరోధించి, పర్యావరణానికి మేలు చేసే యాంటీ–రేడియేషన్ లక్షణాలను కలిగి ఉంటుంది.

ఆవుపేడ పిడకలను సంప్రదాయకంగా పొయ్యిపై ఆహారాన్ని వండడానికి ఇంధనంగా ఉపయోగిస్తారు. ఒక సగటు ఆవుపేడ పిడక 2,100 కేజీల విలువైన శక్తినిస్తుంది.

**ఆవు పేడతో పెయింట్**

పర్యావరణ హితం, తక్కువ ఖర్చులో లభించే ఆవు పేడను పురాతన కాలం నుంచి ఇంటి గోడలకు, నేలకు రంగుగా ఉపయోగిస్తున్నారు. 500 లీటర్ల మిశ్రమానికి 150-170 కేజీల ఆవు పేడ అవసరం అవుతుంది.




ఆవుపేడ పెయింట్ తక్కువ ఖర్చుతో పర్యావరణానికి మేలు చేస్తుంది. వాసన ఉండదు. విషపూరితం కాదు. యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి.

**ఆవు పేడతో మస్కిటో కాయిల్**

ఆవుపేడతో తయారైన మస్కిటో కాయిల్లో 100 శాతం నాచురల్ వస్తువులనే వాడతారు. కెమికల్స్, పెస్టిసైడ్స్ ఏమీ ఉండవు. ఇవి తక్కువ పొగను విడుదల చేస్తాయి. దాదాపు 8 గంటలపాటు పని చేస్తాయి.

ఈ మస్కిటో కాయిల్స్‌ను తయారు చేయడానికి ఆవు పేడ, వేప ఆకుల పొడి, రంపపు దుమ్ము, కొబ్బరి చిప్పల పొడి, చింత గింజల పొడి, వేప ఆయిల్, సిట్రోనెల్లా, నిమ్మ గడ్డి, లవంగం, తులసి, యూకలిప్టస్, పాచౌలీలను వాడతారు. ■



# మామిడికి 'తేనెమంచు' బెడద



పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో అధిక వ్యత్యాసం ఉండటంతో మామిడిలో తేనెమంచు పురుగుల తీవ్రత ఎక్కువగా ఉందని సాంకేతిక ఉద్యాన అధికారి మహబూబ్ బాషా తెలిపారు. ఓర్వకల్లు మండలంలోని వివిధ గ్రామాల్లో మామిడి తోటలను పరిశీలించామని, తేనెమంచు పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నట్లు గమనించినట్లు చెప్పారు. ప్రస్తుతం మామిడి పిందె, కాయ దశల్లో ఉందని, తేనె మంచు పురుగులను అదుపు చేసుకోకపోతే పంట దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం థైయోమిథాక్సమ్ 0.3 గ్రాములు, ఆ తర్వాత బుప్రొఫెజిన్ 2మి.లీ లీటరు నీటికి కలిపి ఒకదాని తర్వాత ఒకటి పిచికారీ చేసుకోవాలన్నారు. సింథటిక్ పైరిత్రాయిడ్స్ అయిన థైయోమిథామిక్స్ + లాంబ్డా, అసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ లాంటివి ఒకసారి కంటే ఎక్కువ పిచికారీ చేయరాదని చెప్పారు.

వీటిని ఒక్కసారికంటే ఎక్కువసార్లు పిచికారీచేస్తే పురుగు తీవ్రత మరింత పెరుగుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో డైనోటెఫ్యురాన్ 20 ఎస్‌జీ-0.2 గ్రాములు లేదా పైమెట్రీజైన్ 50 డబ్ల్యుజీ 0.3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.పురుగు/ దోమ మందుల నివారణకు వేప నూనె 3000 పీపీఎం 3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. మామిడిలో పండు ఈగ ఆశించే దశ మొదలైందని, ఎర బుట్టలు భూమి నుంచి 6-7 అడుగుల ఎత్తులో ఏర్పాటు చేయాలని సూచించారు. ■

# మహిళల ఆరోగ్య సంరక్షణకు 'వాష్' రుణాలు

**మ**హిళల ఆరోగ్య రక్షణకు 'వాష్' (శుద్ధ జలం, పారిశుధ్యం, పరిశుభ్రత) రుణాలు అందించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి మహిళ ఇంటిలో కనీస సౌకర్యాలు లేక పోవడంతో మానసిక శారీరక సమస్యలతో మహిళలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. పరిశుద్ధమైన తాగునీరు, పారిశధ్యం, పరిశుభ్రత లోపంతో చాలా కుటుంబాల్లో మహిళలు రక్త హీనత, కీళ్ల నొప్పులు ఇతర ఆరోగ్య సమస్యలతో సతమతవుతున్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రత్యేకంగా 'మహిళా అభివృద్ధి సొసైటీ' (ఏపిమాస్) అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి, సంఘాల సభ్యులకు వాష్ రుణాలు అందిస్తున్నది.

**అవగాహన లోపంతో సమస్యలు**

మరుగుదొడ్డి నిర్వహణలో నీటి వసతి, తలుపులు లేకపోవడంతో నేటికి బహిరంగ మల మూత్ర విసర్జనలు చేస్తున్నారు. తాగునీటిని ప్లాస్టిక్ డబ్బాల్లో నిల్వ చేయడం, చెలమనీరు తాగడం, సరైన ఖనిజ, లవణాలు లేని నీరు తాగుతున్నారు. పైపుల ద్వారా కలుషితమైన నీరు శుద్ధి చేయకుండా వాడటంతో చాలామంది పలు రోగాల బారిన పడుతున్నారు.

ఈ సమస్య పరిష్కారానికి క్షేత్రస్థాయిలో ఇలాంటి కుటుంబాలను గుర్తించి వాష్ రుణాలు అందించాలి.

మహిళా సంఘం సభ్యురాలై ఉండాలి. బ్యాంకు, స్త్రీనిధి సమైక్యతల అంతర్గత రుణాల ద్వారా 2000 రూపాయల నుండి రూ. లక్ష వరకు తీసుకోవచ్చు. సభ్యులు చేయాల్సింది కేవలం సంఘ సభ్యుల తీర్మానించి మహిళా అభివృద్ధి సొసైటీ ఆప్‌లో సీఆర్‌పీ లాగిన్‌లో అప్‌లోడ్ చేయాలి. సభ్యురాలు పారిశుద్ధ్యం, తాగునీటి వసతికి రుణాలు పొందవచ్చు. ఈ సమస్యలపై అవగాహన కల్పించి రుణాల కోసం తీర్మానించిన క్షేత్రస్థాయి సిబ్బందికి ఒక్క సభ్యురాలికి రుణం అందిస్తే ప్రోత్సాహకంగా రూ. 100 చెల్లిస్తారు.

**రుణాల వినియోగం ఇలా...**

ఇంటిలో నీటి వసతికి బోరు బావి ఏర్పాటు, ప్రభుత్వ కుళాయి కెనక్షన్, తాగునీటికి వాటర్ ఫిల్టర్లు, శుద్ధి యంత్రాలు, మరుగు దొడ్ల నిర్వహణ వర్షపు నీటిని నిల్వ చేయడం, ఇంటిలో పైపులైన్ల ఏర్పాటుకు రూ. 2000 నుంచి లక్ష వరకు రుణం పొందవచ్చు. ప్రతి మహిళ తన ఇంటిలో ఇలాంటి మౌలిక సౌకర్యాల కల్పనకు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

**ఉమ్మడి జిల్లాలోని సంఘాలు, సభ్యుల వివరాలు**

| జిల్లా | మండల సమాఖ్యలు | గ్రామ సంఘాలు | ఎస్‌హెచ్‌జీలు | సభ్యులు |
|---|---|---|---|---|
| ఆదిలాబాద్ | 17 | 557 | 10737 | 115386 |
| కుమురంభీం | 15 | 398 | 7949 | 87823 |
| మంచిర్యాల | 16 | 468 | 10158 | 112345 |
| నిర్మల్ | 18 | 504 | 11892 | 133784 |

**కనీస సౌకర్యాలతోనే ఆరోగ్యం**

– శేషాద్రి, డీఆర్‌డీఓ మంచిర్యాల

ప్రతి మహిళ తన ఇంటిలో కనీస వసతుల ఏర్పాటుకు రుణాలు తీసుకోవాలి. ఆరోగ్యంపై దృష్టి సారించాలి. ప్రభుత్వం ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టి వాష్ రుణాలు అందించాలని ప్రత్యేక సంస్థ ద్వార జిల్లావ్యాప్తంగా క్షేత్రస్థాయిలో శిక్షణ ఇస్తున్నాం. మనిషి జీవన మనుగడకు కావాల్సిన వనరుల ఏర్పాటుకు రుణాలు అందిస్తాం. ప్రతి ఒక్కరు వాష్ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి. ■

# తెలంగాణ మిల్లెట్‌మ్యాన్ శ్రీ సతీశ్ ఇక లేరు



దక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ (డీడీఎస్) ఫౌండర్, తెలంగాణ 'మిల్లెట్ మ్యాన్'గా పిలిచే పీవీ సతీశ్ (77) 2023 మార్చి 19 తేదీన కన్ను మూశారు. కొంతకాలంగా మూత్రపిండాల సమస్యతో బాధపడుతున్న ఆయన అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పాత పంటల పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణకు చేసిన కృషికిగాను ఆయన్ను తెలంగాణ మిల్లెట్ మ్యాన్‌గా (చిరుధాన్యాల ప్రోత్సాహకుడు) గా పిలిచేవారు.

1945 జూన్ 18న కర్నాటకలోని మైసూరులో పుట్టిన పెరియపట్న వెంకటసుబ్బయ్య సతీశ్ (పీవీ సతీశ్) ఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. జర్నలిస్టుగా తన కెరీర్‌ను ప్రారంభించారు. దూరదర్శన్లో దాదాపు 20ఏండ్ల పాటు వివిధ స్థాయిల్లో పనిచేశారు.

1980లో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ కేంద్రంగా డీడీఎస్‌ను స్థాపించారు. పౌష్టికాహార లోపం, భూసార పరిరక్షణ, జీవవైవిధ్యం వంటి అంశాలపై తన వంతు సేవలందించారు. నాలుగు దశాబ్దాలుగా సేంద్రియ వ్యవసాయం, మిలైట్ల సాగు కోసం కృషి చేశారు. రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులకు ప్రత్యామ్నాయంగా సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తూ రైతుల్లో అవగాహన కల్పించారు.

**మిల్లెట్ల సాగుకు సహకారం**

ప్రపంచవ్యాప్తంగా మిల్లెట్లపై చర్చించేందుకు పీవీ సతీశ్ ఎంతో కృషిచేశారు. దళిత, పేద గ్రామీణ మహిళలను సంఘటితం చేసి పెట్టుబడి లేకుండా మిల్లెట్ల సాగు, విస్తీర్ణం, వినియోగం పెంపు కోసం సహకారం అందించారు. ఇందుకుగాను 2019లో ఈక్వేటర్' అవార్డు దక్కింది. ప్రభుత్వ పంపిణీ వ్యవస్థలో మిల్లెట్లను చేర్చడంలో 2018 సంవత్సరాన్ని కేంద్రం జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు.

ఈయన కృషికి అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు లభించాయి. పీవీ సతీశ్ మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ■

## H3N2 ఇన్‌ఫ్లూయెంజా

- కోవిడ్ –19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది.
- ఇన్‌ఫ్లూయంజా – ఎ సబ్‌టైప్ H3N2

**లక్షణాలు**

- గొంతునొప్పి
- జ్వరం 3–5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు– చేయవలసినవి :**

- హ్యాండ్‌వాష్
- ఫేస్ మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.

**చేయకూడనివి**

- షేక్ హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్
- డాక్టర్ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

**జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం....** ■

# కృత్రిమంగా పండ్లు పండించడంలో బహుపరాక్ !

పండ్లు పండడం ప్రకృతి సహజమైన ప్రక్రియ. పిందె కాయగా, కాయ పండుగా మారే ఈ సహజ ప్రక్రియ పండ్లను ఆస్వాదనీయంగా, రుచికరంగా, శరీర పోషణకు ఉపయోగ పడేవిగా చేస్తుంది. అదేవిధంగా ఆర్టిఫిషియల్ రైపెనింగ్ అనేది పక్వానికి వచ్చిన కాయలను నియంత్రిత కృత్రిమ పద్ధతిలో పండేలా చేసే ప్రక్రియ. ఈ పద్ధతిలో వినియోగదారు కోరుకునే విధంగా పండించవచ్చు. పండ్ల నిలువ కాలం పెరుగుతుంది కూడా. పక్వానికి వచ్చిన మామిడికాయలను సుదూర ప్రాంతాలకు సులభంగా తరలించి, తరువాత కృత్రిమంగా పండించటం వలన నష్టాలు నివారించవచ్చు.

అయితే, ఈ కృత్రిమ పద్ధతిలో పండించే పండ్ల మీద మనుషులకు హానిచేసే ఆర్సెనిక్, భాస్వరం రసాయన జాడలు కొద్ది పాళ్లల్లో పండ్లపై మిగిలిపోతున్నందున కొంతమందికి మైకము, దప్పిక, చికాకు, బలహీనత, మింగడంలో ఇబ్బంది, వాంతులు, చర్మ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికి కారణం కావచ్చు.

ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ కాల్షియం కార్బైడ్ వాడకాన్ని నిషేదించింది. దానికి సంబందించిన నియమనిబంధనలను ఆహారభద్రత, ప్రమాణాల (అమ్మకాలపై నిషేధం మరియు పరిమితులు) రెగ్యులేషన్, 2011లోని సబ్ – రెగ్యులేషన్ 2.3.5లోని నిబంధన ప్రకారం పండ్లను కృత్రిమంగా పండించడానికి కాల్షియం కార్బైడ్ (మసాలా)ను ఉపయోగించడాన్ని ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ నిషేధించింది.

కాల్షియం కార్బైడ్ నుంచి విడుదలయ్యే ఆశీతలీను వాయువు (ఎసిటిలీన్ గ్యాస్) పని చేసే వర్కర్స్‌కు కూడా అంతే హానికరం. కాల్షియం కార్బైడ్ అప్లై చేసేటప్పుడు పండ్లతో తాకటం మరియు పీల్చటం లాంటి అవకాశం ఉంది. మరియు పండ్లపై ఆర్బెనిక్ మరియు భాస్వరం అవశేషాలను వదిలివేస్తుంది.

అందువల్ల పండ్లు పండించడానికి ఈ రసాయనాన్ని ఉపయోగించడం భారతదేశంలో నిషేధించబడింది. అందుకనుగుణంగా, ఎఫ్ఎస్ఎస్ఏఐ ఇథిలీన్ మరియు దానికి అనుగుణమైన దాని ఉత్పతులను మాత్రమే ఉపయోగించాలి అని సూచించింది. మరియు దీనిని వాడే విధి విధానాలను సూచించింది.

తద్వారా పండ్లను మాగబెట్టడం ఖచ్చితంగా నియంత్రించబడుతుందని నిర్ధారించడానికి, ఎన్ఐఎస్ఎస్ఎం ఇథిలీన్‌ను పంట, రకం మరియు ఎథెఫాన్ వంటి వనరుల ద్వారా పరిపక్వతను బట్టి 100 సిపిఎమ్ (100 ఎంఎల్ / ఎల్) వరకు మోతాదును నిర్ణయించింది.

ఈ మోతారు వద్దనే పండ్లకు తగినంత ఇథిలీన్ వాయువు బయటకు వచ్చి పండు పక్వానికి లేదా పండేలా తోడ్పడుతుంది. అయినప్పటికీ ఈ మొత్తం కృతిమ ప్రక్రియలో రసాయనికాలను నేరుగా తాకటం లేదా పీల్చటం శ్రేయస్కరం కాదని, తగిన జాగ్రత్తలను పాటించాలని ఎఫ్ఎస్ఎస్ఏఐ సూచించింది.

ఇథిలిన్ వాయువు ద్వారా పండ్లను కృత్రిమంగా మాగబెట్టడం అన్ని అంశాలను వివరించే స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎన్ఐఓసి) ఎఫ్ఎస్ఎస్ఏఐ ద్వారా జారీ చేయబడింది.

అది ఈ క్రింది లింక్ ద్వారా కూడా తెలుసుకోవచ్చు.

https://www.fssal.gov.in/upload/uploadfiles/files/Guidance Note Vera Artificial Ripening Fruits_03_01 2019 Revised 10.02.2020.pdf

అయితే పైన పేర్కొన్న ఆదేశాలు ఉన్నప్పటికీ, వ్యాపారులు/ హ్యాండ్లర్లు ఇప్పటికీ నిషేధిత పదార్థాన్ని అంటే కాల్షియం కార్బైడ్రు ఉపయోగిస్తున్నారని లేదా పండ్లను నికి ముంచడం వంటి తప్పు పద్దతిలో ఇథిలీన్ గ్యాస్ ఉపయోగిస్తున్నారని ఎఫ్ ఎస్ ఎస్ ఎ ఐ దృష్టికి తీసుకు

రాబడింది. అందువల్ల అన్ని వ్యాపారులు/పండ్ల హ్యాండ్లరు! రైపెనింగ్ ఛాంబర్‌ను నిర్వహిస్తున్న ఎఫ్‌బిఓలు పైన పేర్కొన్న సూచనలను కచ్చితంగా పాటించాలని, పండ్లు కృత్రిమంగా పక్వానికిరావడానికి ఎటువంటి నిషేధిత పదార్థాన్ని ఉపయోగించడం లేదా ఇథిలీన్ రసాయన జాడలను ఉపయోగించడం మానుకోవాలని ఆదేశించింది. అటువంటి ఏదైనా సంఘటన గుర్తించబడితే ఎఫ్ ఎస్ ఎస్ చట్టం ప్రకారంగా తీవ్రమైన చర్యలు తీసుకోబడతాయి.

ఇంకా ఏదైనా కాల్షియం కార్బైడ్ (మసాలా) వాడకం లేదా పండ్లను కృత్రిమంగా పండించడం కోసం అనుమతించ బడని పదార్థాలను ఉపయోగించడం వినియోగదారులు గమనించినట్లయితే, అటువంటి ఉల్లంఘనదారులపై చర్య తీసుకోవడానికి సంబంధిత రాష్ట్ర ఆహార భద్రత కమిషనర్ల దృష్టికి తీసుకురావచ్చు. లింక్‌లో అన్ని రాష్ట్రాలు / యూటీల ఆహార భద్రత కమిషనర్ల వివరాలు అందుబాటులో ఉన్నాయి.

https://www.fssai.gov.in/cms/commission-fers-of-food-safety.php. ■

## కేఎల్ బీ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

**జా**తీయ చేనేత దినోత్సవం 2023 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ బాపూజీ (కేఎల్బీ) అవార్డుల ప్రదానం కోసం రాష్ట్ర చేనేత జౌళి శాఖ చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నది.

చేనేత కళా కారులకు డిసెంబర్ 31, 2022 నాటికి 30 ఏండ్ల వయసు, పదేండ్ల అనుభవం, అలాగే, చేనేత డిజైనర్లు డిసెంబర్ 31, 2022 నాటికి 25 ఏండ్ల వయసు, ఐదేండ్ల అనుభవాన్ని అర్హతలుగా నిర్ణయించారు.

దరఖాస్తులను ఏప్రిల్ 15వ తేదీలోగా జిల్లా చేనేత జౌళి సహాయ సంచాలకులకు సమర్పించాలని పేర్కొన్నది. వివరాలకు www.handtex.telangana.gov.in వెబ్‌సైట్‌ని సంప్రదించాలని సూచించింది. ■

## అంతరించిపోతున్న తేనెటీగలు, అరుదుకానున్న అసలైన తేనె !

**పం**టల రక్షణ కోసం ఉపయోగించే పురుగుమందులు తేనెటీగలను అంతం చేస్తున్నాయని జీవవైవిధ్య శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ పురుగు మందుల కారణంగా తేనెటీగలు పూల సువాసనలను గుర్తించలేక పోతున్నట్టు పలు పరిశోధనల్లో వెల్లడైంది. బ్రిటన్‌లో పదేండ్లలో 13తేనెటీగల జాతులు అంతరించి పోగా, మరో 35 జాతులు ప్రమాదంలో ఉన్నాయని ఆ దేశ వ్యవసాయ విభాగం ఆందోళన వ్యక్తం చేసింది. ఇందుకు పంటలకు వాడుతున్న నికోటినాయిడ్స్ కారణమని వెల్లడించింది.

గత శతాబ్ద కాలంలో ప్రపంచవ్యాప్తంగా 18 జాతులు పూర్తిగా కను మరుగైపోయాయని, మరో 180 జాతులు అత్యంత ప్రమాదకర స్థితిలో ఉన్నాయని ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ కన్జర్వేషన్ క్యూరేట్ (ఐయూసీఎన్) ప్రకటించింది. యుద్ధప్రాతిపదికన తేనెటీగల సంతతిని పెంచకపోతే సమీప భవిష్యత్తులో ప్రపంచం ఆహార కొరతను ఎదుర్కొనక తప్పదని హెచ్చరించింది.

పూల పరాగ సంపర్కానికి తేనెటీగల అవసరాన్ని గుర్తించిన యూరోపియన్ యూనియన్ 2018మేలో నికోటి నాయిడ్స్‌పై నిషేధాన్ని విధించింది. ప్రపంచ జనాభాకు అవసరమైన ఆహారధాన్యాల కొరతను తగ్గించాలంటే తేనెటీగల సంఖ్య పెరగాలని, ఇందుకు రసాయన పురుగు మందుల వాడకాన్ని తగ్గించడం ఒక్కటే పరిష్కారమని 2019లో చైనాలో జరిగిన ఐక్యరాజ్య సమితి బయోడైవర్సిటీ కాన్ఫరెన్స్ (కాఫ్-15) సదస్సు పేర్కొన్నది. తేనెటీగల ఆవాసాలను రక్షించడానికి, ప్రభుత్వాలు, సంస్థలు, పౌర సమాజాన్ని చైతన్యం చేసి ప్రోత్సహించడానికి ఐక్యరాజ్య సమితి ఏటా మే 20న తేనెటీగల దినోత్సవాన్ని నిర్వ హించాలని ప్రకటించింది. తేనెటీగలు ప్రపంచవ్యాప్తంగా ఆహార భద్రతకు దోహదం చేస్తున్నాయి. ఏటా 1.77 మిలియన్ మెట్రిక్ టన్నుల తేనెను మనకందిస్తున్నాయి. ■

నీకు ఎందుకూ ఉపయోగపడని వారితో వ్యవహరించే తీరు నీ వ్యక్తిత్వానికి ఒక కొలమానం

# రైతులకు నెలకు 3 వేల రూపాయల పింఛన్

రైతుకు ఆసరా కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టింది. రైతుల రుణాల కోసం కిసాన్ క్రెడిట్ కార్డులను ఇస్తోంది. పెట్టుబడి సాయం కోసం పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని అమలు చేస్తోంది. అలాగే, వయసు పైబడిన రైతులకు ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశంతో అమలు చేస్తున్న మరో పథకమే ప్రధానమంత్రి కిసాన్ మాన్ ధన్ యోజన. ఈ పథకం కింద 60 ఏళ్లు నిండిన రైతులు నెలకు కనీసం రూ. 3 వేల చొప్పున పెన్షన్ పొందచ్చు. ఈ పథకం అర్హత నమోదు వివరాలు ఇవీ...

**అర్హత...**

దేశంలోని వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సంబంధిత భూ రికార్డుల్లో పేర్లు ఉండాలి. అందులో 2 హెక్టార్ల వరకు సాగు చేయదగిన భూమి కలిగి ఉండాలి. 18-40 మధ్య వయసున్నవారై ఉండాలి.

వయసు 60 దాటాక ఈ పథకం కింద నెలకు కనీస పింఛను రూ. 3 వేలు అందుతుంది. ఒక వేల అర్హుడైన వ్యక్తి మరణిస్తే అతడి జీవిత భాగస్వామికి 50 శాతం పెన్షన్ వస్తుంది. కేవలం భాగస్వామికి మాత్రమే ఇలా పెన్షన్ లభించే వెసులు బాటు ఉంటుంది. అతడి పిల్లలకు వర్తించదు.

**ఎంత కట్టాలంటే ?**

అర్హుడైన రైతు తనకు 60 ఏళ్లు వచ్చేంతవరకు నెలకు రూ. 55 నుంచి రూ. 220 వరకు చెల్లించాలి. రైతుకు 60 ఏళ్లు నిండగానే పెన్షన్ కోసం క్లెయిమ్ చేసుకోవాలి. అనంతరం ప్రతి నెలా రైతు బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం ఆ పెన్షన్ను అందిస్తుంది.

**వీరు అనర్హులు**

నేషనల్ పెన్షన్ స్కీం, ఈఎస్ఐ, ఈపీఎఫ్వో పథకంతో పాటు ఏ ఇతర చట్టబద్ధమైన సామాజిక భద్రతా పథకాల నుంచి లబ్ది పొందుతున్నవారు. జాతీయ పెన్షన్ పథకాన్నెంచుకున్న రైతులు, ప్రభుత్వ ఉద్యోగులు ఈ పథకానికి అనర్హులు.

ఈ పథకంలో చేరాలంటే దరఖాస్తుదారుడు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్, పేరు, పుట్టిన తేదీ, బ్యాంకు ఖాతా వివరాలు, మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీ, జీవిత భాగస్వామి వివరాలు సమర్పించాల్సి ఉంటుంది. అర్హత గల రైతులు తమ ప్రాంతంలో ఉన్న కామన్ సర్వీస్ సెంటర్/మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

18 నుంచి 50 ఏళ్ళ మధ్య వయసున్న రైతులు 60 ఏళ్లు వచ్చేవరకు నెలవారీ చందాగా రూ. 55 నుంచి రూ. 200 చెల్లించాల్సి ఉంటుంది. 60 ఏళ్లు నిండాక పింఛన్ అందుతుంది. ■



## *విద్యార్థులే పంటలు పండిస్తున్నారు !*

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ బాలికల ఆశ్రమ పాఠశాలలో ఎకరా స్థలంలో బడి తోటను ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రస్తుతం 270 మంది విద్యార్థినులు చదువుకుంటున్నారు. తమకు అవసరమైన కూరగాయలను వారే స్వయంగా పండించుకుంటున్నారు. జామ, మామిడి, పలు పూల మొక్కలనూ పెంచుతున్నారు. 50 జామ చెట్లను మూడేళ్ల కిందట నాటగా, ఏడాదినుంచి అవి కాయలు కాస్తున్నాయి. అన్నింటినీ సేంద్రియ ఎరువులతో పండిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉత్తం తెలిపారు. బాలికలకు సమయం దొరికినప్పుడల్లా మొక్కలను సంరక్షిస్తూ... కూరగాయలు కోస్తారని వివరించారు. ■

# రోగనిరోధకశక్తికి దివ్యౌషధం తేనె, నిమ్మరసం!

**రో**గనిరోధకశక్తి బలోపేతం కావటానికి తేనె బాగా ఉపయోగపడుతుంది. ఇందులో విశృంఖల కణాలను, హానికారక బ్యాక్టీరియాను అడ్డుకునే గుణాలు దండిగా ఉంటాయి. తేనెను శుద్ధి చేసినప్పుడు, వెలుగు తగిలినప్పుడు దీనిలోని పుప్పొడి దెబ్బతింటుంది. ఎక్కువ పోషకాలు ఉండేది ఇందులోనే, అందువల్ల ముడి తేనె అయితే మేలు.

- క్యాల్షియం, ఐరన్, సోడియం, పాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం వంటి ఖనిజ లవణాలతో పాటు విటమిన్ సి, విటమిన్ బి వంటి విటమిన్లు, ప్రొటీన్లు కూడా ఉంటాయి.
- ముదురు రంగు తేనెలో యాంటీఆక్సిడెంట్లు ఇంకాస్త ఎక్కువగా ఉంటాయి.
- ఒక గ్లాసు గోరువెచ్చటి నీటిలో చెంచాడు తేనె, సగం చెక్క నిమ్మరసం కలిసి పరగడుపున తాగితే మలబద్ధకం, ఛాతీ మంట తగ్గుతాయి.
- ఊబకాయం తగ్గటానికి ఉపవాసం చేసేవారు తేనె, నిమ్మరసం కలిపిన నీళ్లు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది.
- మద్యం తాగిన మర్నాడు తలెత్తే తలనొప్పి వంటి సమస్యలకూ తేనె కళ్లెం వేస్తుంది. ఇందులోని ఫ్రక్టోజ్ అనే సహజ చక్కెర కాలేయం మద్యాన్ని త్వరగా విడగొట్టేలా చేస్తుంది. హాయి భావన కలిగిస్తుంది.
- చెంచా తేనెకి... చెంచా నిమ్మరసం కలిపి తీసుకుంటే జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కలుగుతుంది.
- ఒక కప్పు హెర్బల్టీకి ఒక చెంచా తేనె కలిపి తాగితే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి చక్కని డిటాక్సిఫికేషన్ జరుగుతుంది.
- బరువు తగ్గాలనుకునేవారు చెంచా తేనెకి... అరచెంచా దాల్చినచెక్క పొడి కలుపుకొని తీసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి, పంటి సమస్యల నుంచీ ఉపశమనం కలుగుతుంది.
- రెండు చెంచాల యాపిల్ సిడార్ వెనిగరికి ఒక చెంచా చొప్పున తేనె కలిపి తాగితే సైనస్ అదుపులో ఉంటుందట.
- తేనె, గులాబీనీరు వంటి వాటిలోని వ్యాధినిరోధక గుణాలు మచ్చలను దూరం చేస్తాయి. గులాబీ నీరు:



చర్మంలోని పీహెచ్ స్థాయిలను సమన్వయం చేసి, తాజాగా ఉంచుతుంది.

- ఆరోగ్యమైన, సహజ రంగులో అధరాలుండాలంటే మృత కణాలను తొలగించాలి. అందుకు స్పూను తేనెలో పంచదారను కలిపి రుద్దితే మంచి ఫలితముంటుంది. రోగనిరోధకశక్తికి దివ్యౌషధం తేనె, నిమ్మరసం!


## పొటాష్‌తో వరిలో అధిక దిగుబడులు

**యా**సంగిలో వరిసాగులో సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు సాధించవచ్చని జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ అన్నారు. పరిగి మండలం నస్కల్‌లో వరిచేలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరిపంటకు కచ్చితంగా పొటాష్ వేయాలని సూచించారు. ఎకరానికి 25 కిలోల పొటాష్‌ను చిరుపొట్ట దశలో చల్లాలని సూచించారు. 25 కిలోలు పిలకలు వేసే దశలో 25 కిలోలు అంకురం దశలో వేయాలని సూచించారు. ఎన్ను బయటకు వచ్చే దశలో మరో 25 కిలోలు చల్లినట్లయితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. ■

శత్రువులు వున్నారంటే నీవు గట్టివాడివే ; జీవితంలో ఒక్కసారైనా నమ్మినదానికోసం నిలబడ్డావన్నమాట

# ఉపాధి'కి ఆధార్ లింక్‌తో అక్రమాలకు అడ్డుకట్ట

**జా**తీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో పని చేసే కూలీలకు ఆధార్ కార్డు అనుసంధానం ప్రక్రియ నెల రోజులుగా సాగుతున్నది. మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 90 శాతం వరకు పూర్తయింది. ఉపాధి హామీ సిబ్బంది కూలీల ఆధార్ వివరాలను సేకరించి జాబ్ కార్డులకు అనుసంధానం చేస్తున్నారు. దీంతో ఆన్‌లైన్‌లో కూలీల హాజరును నమోదు చేసి నేషన్ మొబైల్ మానిటరింగ్ యాప్‌లో వివరాలను నిక్షిప్తం చేస్తున్నారు. ఇక పనుల్లో అవకతవకలను చాలావరకు నియంత్రించవచ్చని అధికారులు చెబుతున్నారు. మిగిలిన 10 శాతం కూలీలకు సంబంధించిన వివరాల్లో తప్పులు దొర్లడంతో అనుసంధానంలో ఆలస్యం నెలకొన్నదని వివరించారు.





మెదక్ జిల్లాలో మొత్తం 2,16,082 మంది కూలీలు ఉపాధిహామీ జాబ్ కార్డులను కలిగి ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు 2,01,123 మంది కూలీల ఆధార్ కార్డుల ఆధార్ అనుసంధానాన్ని ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేశారు. ప్రతీ ఉపాధిహామీ కూలీ ప్రాథమిక వివరాలను అప్పట్లోనే జాబ్ కార్డులో నమోదు చేయగా, బ్యాంకు ఖాతా నంబర్, కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు.

ఇందుకోసం గ్రామాల్లో చాటింపు వేస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఆధార్ లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకొని ఐడీ నంబర్‌ను నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో పాపన్నపేట మండలంలో అత్యధికంగా 14,538 జాబ్ కార్డులను ఆధార్‌కు లింకు చేశారు.

చిన్నశంకరంపేటలో 14,505, నార్సింగి మండలంలో తక్కువగా 5,256 జాబ్ కార్డులను అనుసంధానం చేశారు.

**అక్రమాలకు బ్రేక్**

గతంలో ఉపాధిహామీ పనుల్లో బినామీ వ్యక్తులు మరొకరి పేరిట డబ్బు తీసుకునే వారు. కుటుంబంలో ఎవరో ఒకరు పని చేసేవారు. ఉపాధి కూలీలకు సంబంధించిన ఆధార్ కార్డులను అనుసంధానం చేస్తుండటంతో అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది.




జాబ్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేయని పక్షంలో చెల్లింపులు నిలిపివేస్తామని గతంలోనే కేంద్రం హెచ్చరించింది. అయితే ఈ ప్రక్రియతో పని చేసిన కూలీల బ్యాంకు ఖాతాలో నేరుగా డబ్బు జమవుతాయి. ఇప్పటికే జిల్లాలో 90 శాతం కూలీల జాబ్ కార్డులు ఆధార్‌తో అనుసంధానం చేశాం. మిగతా సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అవి కూడా అధిగమించి 100 శాతం పూర్తి చేస్తాం.

*– శ్రీనివాస్, మెదక్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి*

■

వైఫల్యాన్ని ఒప్పుకోవడం కూడా సాహసమే, అయితే ఈ ఒప్పుకోలు సాఫల్యాన్ని అందుకునేదాకా ఆగదు

# ప్రభుత్వాలు ఊతమిస్తేనే కోళ్ళ పరిశ్రమ కళకళ

**అ**తి తక్కువ నీరు, వేల పెట్టుబడితో వ్యవసాయాధారిత కార్యకలాపాలన్నింటిలో కోళ్ల పెంపకం మంచి ఆదరణ దక్కించుకుంది. బ్యాంకుల జాతీయీకరణ తరవాత కోళ్ల పెంపకానికి ఇచ్చే రుణాలను వ్యవసాయ విభాగంలోకి తెచ్చారు. దానివల్ల రుణ వితరణ పెరిగింది. పెద్దగా శిక్షణ అవసరం లేకున్నా కొద్దిపాటి జాగ్రత్తలతో సులభంగా కొనసాగించే అవకాశం ఉండటంతో తెలుగు రైతులు కోళ్ల పెంపకాన్ని బాగా ఆదరించారు. వారు ఇతర రాష్ట్రాలకూ వెళ్ళి కోళ్ల ఫారాలు ప్రారంభించారు. విదేశీ కోళ్లను దిగుమతి చేసుకుని పెంచడం మొదలు పెట్టడంతో హేచరీల (కోళ్ల ఉత్పత్తి కేంద్రాల) వ్యాపారం బాగా ఊపందుకుంది.

హేచర్ నిపుణులను నియమించుకొని వారిని అమెరికా వంటి దేశాలకు పంపించి శిక్షణ ఇప్పించి సాంకేతికతను రైతులకు చేరువ చేశాయి. విదేశాల నుంచి కోళ్లను పదేపదే దిగుమతి చేసుకొనే అవసరం లేకుండా మేలిమ జాతి కోళ్లను సంకర విధానాలతో భారత్‌లోనే అభివృద్ధి చేసే స్థాయికి ఎదిగాయి. 1970 నుంచి రెండు దశాబ్దాల్లో కోళ్లకు కావాల్సిన టీకాలు, మందులు, మేత మిశ్రమాలు సర్వం అందుబాటు లోకి తెచ్చుకొని స్వయం సమృద్ధిని సాధించాయి.

భారత్ ప్రపంచంలో గుడ్ల ఉత్పత్తిలో ద్వితీయ స్థానం కోడి మాంసం ఉత్పత్తిలో తృతీయ స్థానంలో నిలుస్తోంది. దేశీయంగా కోడిగుడ్లకు కోళ్లకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడం ఆవేదన కలిగించే అంశం. ఉత్పత్తిని వేగంగా పెంచుకుంటూ పోవడం దీనికి కారణం కావచ్చు. పదేళ్ళ కిందటితో పోలిస్తే ప్రస్తుతం దేశీయంగా ఏటా కోడిమాంసం ఉత్పత్తి పదిశాతం అధికమవుతోంది.

మరోవైపు కోళ్ళ పెంపకానికి అత్యంత ఆవశ్యకమైన మొక్కజొన్న, సోయా పంటల సాగులో పెరుగుదల మూడు శాతమే ఉంటోంది. ఫలితంగా కోళ్ల మేత ధరలు కొండెక్కుతున్నాయి. 2017-18లో రూ.14 మాత్రమే ఉన్న కేజీ మొక్కజొన్న ధర ప్రస్తుతం రూ.25 అయింది. కేజీ సోయా ధర రూ.27 నుంచి రూ.50-60కి చేరింది. అప్పట్లో రూ.3.50 ఉన్న గుడ్డు ధర ప్రస్తుతం అయిదు రూపాయల లోపే ఉంది. కోళ్లఫారాల్లో కేజీ లైవ్ బ్రాయిలరు కోడి ధరలు సైతం అయిదేళ్ల క్రితం రూ.68-70మధ్య ఉండేవి. ఇప్పుడవి వంద రూలకు మించడం లేదు. ప్రస్తుతం దేశీయంగా కోళ్ల దాణా సాగు విస్తీర్ణం పెరిగి, వాటి ధరలు దిగిరావడమన్నది తేలికైన విషయం కాదు. మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం కారణంగా దాణా దిగుమతులకు అవరోధం తలెత్తింది. ఈ తరుణంలో జన్యు సవరణ విత్తనాలకు అనుమతిస్తే దిగుబడులను పెంచుకోవడానికి అవకాశం లభిస్తుంది.

గుడ్ల విక్రయాలకు తగిన సదుపాయాలు భారత్‌లో రైతులకు లేవు. తెలుగు రాష్ట్రాలు ఎప్పటి నుంచో గుడ్లను ఎగుమతి చేస్తున్న ఇరాన్, ఇరాక్ వంటివి అనేక రాయితీలను కల్పిస్తున్నాయి. ఫలితంగా ఇతర దేశాలతో పోటీ పెరిగి నానాటికీ మన గుడ్ల ఎగుమతులకు అవకాశాలు సన్నగిలి పోతున్నాయి. మధ్యాహ్న భోజన పథకం, అసుపత్రులు, హాస్టళ్ళు, అంగన్‌వాడీల్లో పంపిణీ ద్వారా కొంతవరకు తెలుగు రాష్ట్రాల్లో గుడ్ల వినియోగం బాగుంది. కానీ, ప్రభుత్వపరంగా సరైన సహకారు అందడం లేదు. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, పశ్చిమ్ బెంగాల్, బీహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో కోళ్ల అభివృద్ధి సంస్థలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో వాటిని రద్దు చేశారు. కోళ్ళ అభివృద్ధి సంస్థలను అనుసంధానిస్తూ కేంద్రం ఒక ప్రభుత్వం సంస్థను ఏర్పాటు చేసి కోళ్ల రైతులకు తగిన సహాయాన్ని అందించాలి. వాణిజ్యపరంగా కోళ్లను పెంచే రైతులకు దేశీయంగా పథకాలు ఏవీ అందుబాటులో లేవు. హేచరీలు, ఆహార శుద్ధి కేంద్రాల స్థాపనకు ప్రోత్సాహాన్ని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని పాలకులు చెబుతున్నారు. దాన్ని ఆచరణలలోకి తేవాలి. పౌల్ట్రీ రంగం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వాలు సరైన ఊతం అందించడం తప్పనిసరి !

– ఎమ్.ఎన్.రావు

■

యుద్ధాన్ని మనం ముగించకపోతే యుద్ధం మనలను ముగిస్తుంది

# పోషకాల ఖజానా బూడిద గుమ్మడి !

గుమ్మడి కాయలతో మనం ఎన్నో రకాల వంటకాలు చేసుకుంటుంటాం. మనం ఎక్కువగా ఆహారాల్లో వాడేవి సాధారణ గుమ్మడికాయలు. రెండో రకం బూడిద గుమ్మడి కాయలను కేవలం దిష్టి తగలకుండా ఇంటిముందు గుమ్మానికి కట్టేందుకు వాడుతుంటాం. వాహన పూజల సమయంలో వినియోగిస్తుంటాం. వడియాలుగా పెట్టుకుని తింటుంటాం. అయితే, వీటిని నిత్యం తినడం లేదా జ్యూస్‌గా చేసుకుని తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చునని సెలవిస్తున్నారు పోషకాహార నిపుణులు.



బూడిద గుమ్మడికాయ.. వింటర్ మిలన్, చైనీస్ మిలన్, సఫేద్ కద్దూ.. ఇలా ఎన్నో పేర్లతో పిలుస్తుంటాం. గ్రామాల్లో ఇంటి వెనకాలే విరివిగా కాస్తుంటాయి. అయితే, వీటిని తినకుండా మనం లైట్ తీసుకుంటాం.

మన శరీరానికి కావాల్సిన అనేక పోషకాలు దీనిలో ఉంటాయి. ప్రోటీన్లు, ఫైబర్, జింక్, కాల్షియం, ఐరన్‌తో పాటు విటమిన్లు బీ1, బీ2, బీ3, బీ5, బీ6 వంటివి వీటిని తినడం ద్వారా పొందవచ్చు. వీటిలో 96 శాతం నీరు ఉండి డీహైడ్రేషన్ సమస్యల నుంచి రక్షిస్తుంది. శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడంలో సహకరిస్తుంది.

వీటిని కూరగా చేసుకోవడం ఇష్టం లేని వారు జ్యూస్‌గా చేసుకుని నిత్యం తాగితే ఆరోగ్యానికి ఎంతో మంచిది. వీటిలో ఉండే ఫైబర్ మన శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. అధిక బరువు తగ్గించుకోవచ్చు. జీర్ణ సమస్యలు నయమవుతాయి. మలబద్ధకం, గ్యాస్, అజీర్తి సమస్యలను దూరం చేసుకోవచ్చు. వీటిలో ఉండే కాల్షియం మన ఎముకలను దృఢంగా తయారుచేస్తుంది.

రక్తహీనత నుంచి బయటపడేందుకు వీటిలోని ఐరన్ సాయపడుతుంది. పొట్టలో అల్సర్లు తగ్గుతాయి. కడుపులో మంట నుంచి ఉపశమనం పొందవచ్చు. నిత్యం ఈ జ్యూస్ తీసుకోవడం వల్ల చర్మం కాంతివంతంగా తయారవుతుంది.



వైరస్‌లు, బ్యాక్టీరియల నుంచి రక్షణ పొందవచ్చు.

ఈ జ్యూస్‌లో అధికంగా ఉండే విటమిన్ సీ, బీటా కెరోటిన్‌లు శరీరంలో రోగ నిరోధకశక్తిని పెంచడంలో దోహదపడతాయి. ఆందోళన, ఒత్తిడి వంటి వాటితో బాధపడే వారు ఈ జ్యూస్‌ను ప్రతిరోజూ తాగడంవల్ల ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. అధిక రక్తపోటుతో బాధపడే వారు ఈ జ్యూస్ తాగడంవల్ల మంచి ఫలితం ఉంటుంది.

ప్రతిరోజూ రాత్రి నిద్రపోవడానికి ముందు ఈ జ్యూస్‌లో తేనె కలిపి తీసుకోవడం వల్ల మంచి నిద్ర పొందవచ్చు. రోజుకు మూడు గ్లాసుల బూడిద గుమ్మడి జ్యూస్ తాగడంవల్ల మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యతో పాటు ఇతర మూత్రపిండాల సమస్యలు కూడా తగ్గుతాయి. ■

అభూత కల్పనలను నమ్మేవారు అఘాయిత్యాలు కూడా చేస్తారు

# మహిళలు, బాలికలపై ప్రబలంగా ఉగ్రవాద హింస!

మహిళలు, బాలికలపై ఉగ్రవాదులు సాగిస్తున్న హింస ప్రబలంగా ఉందని భారత్ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తెలిపింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ మహిళల శాంతి భద్రతలకు సంబంధించి 1325 రిజల్యూషన్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ప్రసంగించారు. ఈమేరకు రుచిరా మాట్లాడుతూ... ఉగ్రవాదం, హింసాత్మక తీవ్రవాదం తదితరాలు మానవహక్కులను తీవ్రంగా ఉల్లంఘించేవి. పైగా ప్రపంచ శాంతి భద్రతలకు నిరంతరం ముప్పుగా కొనసాగుతున్నాయి. దీని కారణంగా మహిళలు, బాలికలు తీవ్రంగా కలత చెందుతున్నారని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అన్ని రకాల తీవ్రవాదం పట్ల జీరో టాలరెన్స్ విధానాన్ని అవలంభించాలని ఆమె పిలుపునిచ్చారు.

అక్టోబర్లో మహిళల శాంతి భద్రతలపై ఐరాస భద్రతా మండలి 1325వ తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం సంఘర్షణలు, శాంతి చర్చలు, శాంతి నిర్మాణం, శాంతి పరిరక్షణ, మానవతా ప్రతిస్పందన, తదితరాల్లో మహిళల పాత్రను తెలియజేస్తోంది. అంతేగాదు ఇది సంఘర్షణ అనంతర పునర్నిర్మాణం, సమాన భాగస్వామ్యం, శాంతి భద్రతలకు సంబంధించి అన్ని రకాలుగా వారి పూర్తి ప్రమేయానికి సంబంధించిన ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది.

మహిళలకు మంచి అనుకూలమైన వాతావరణాన్ని అందించడానికి చట్టబద్ధమైన నియమాలు తప్పనిసరి. అలాగే ఆఫ్ఘనిస్తాన్ పరిస్థితిని ప్రస్తావిస్తూ... ఆగస్టు 2021లో భారత్ కౌన్సిల్ ఆఫ్ ప్రెసిడెన్సీలో ఆమోదించిన యూఎన్ఎస్సీ తీర్మానం 2593 ప్రకారం... ఆఫ్ఘనిస్తాన్లో మహిళల భాగస్వామ్యంతో కూడిన సమ్మిళిత ప్రాతినిధ్య పాలన ప్రాముఖ్యతను నొక్కి చెబుతోంది.

అలాగే మహిళలపై హింసకు పాల్పడే వారి శిక్షార్హత గురించి తనిఖీ చేయడంలో జాతీయ అధికారులు ఐక్యరాజ్య సమితి, ప్రాంతీయ సంస్థలకు సాయం చేయాలి.

సంఘర్షణ అనంతర పరిస్థితుల్లో మహిళలు ఎదుర్కొంటున్న అసమానతలు, హింసలను పరిష్కరించడంలో సభ్యదేశాలకు మద్దతు ఇవ్వాలి. శాంతిస్థాపన ప్రయత్నాలలో మహిళలపై దృష్టి పెట్టడం అత్యంత కీలకం. ఇలాంటి వాటిని ముందుకు తీసుకువెళ్లడంలో మహిళా పోలీసు అధికారులు కీలక పాత్ర పోషిస్తారు. అలాగే భారతదేశంలో లింగ




సమానత్వాన్ని స్వాగతిస్తున్నాం. జనవరి 2023లో ఐక్యరాజ్య సమితి శాంతి పరిరక్షక కార్యక్రమాలకు అత్యధికంగా సైన్యాన్ని అందించిన దేశాలలో భారత్ ఒకటి. 2007 లైబీరియాలో మొత్తం మహిళా పోలీసులు విభాగాలను ఏర్పాటు చేసిన మొదటి దేశం భారతదేశం. అంతేగాదు మహిళ రక్షణ సలహాదారుల విస్తరణకు భారత్ మద్దతు ఇస్తోంది.

మహిళా శాంతి భద్రతల ఎజెండాను బలోపేతం చేస్తున్నప్పటికీ శాంతిస్థాపనలో మహిళలు ఇప్పటికీ తక్కువగానే ప్రాతినిధ్యం వహించడం బాధకరం. కానీ భారత సాంస్కృతిక సంప్రదాయాల్లో భూమిని తల్లిగా పరిగణించటం ప్రజలకు నేర్పింది. దేశ సాధికారతకు మహిళ పురోగతి చాలా ముఖ్యమని భారత్ గట్టిగా విశ్వసిస్తుందని రుచిరా అన్నారు. ■

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్.పి.ఓ)

సహకారమే పునాదిగా సంఘాల బలోపేతం
సేవలే ఆధారంగా ప్రగతి దిశలో రైతుల పయనం

## చేపట్టే పనులు




NABARD

MAHILA SADHIKARATHA
Publication Date: 01-04-2023 ; Posting Date: 05 & 06-04-2023

RNI Regd No: TELTEL / 2003 /16365
Postal Regd No: HD/1064/2021-23

## ఏపిమాస్ కార్యక్షేత్రాలలో మహిళా దినోత్సవ చిత్రమాలిక ... మరికొన్ని దృశ్యాలు



భైన్సాలో .... హైదరాబాదులో ... పెద్దవడుగూరులో ...



జమ్మికుంట ... కురబలకోట, వాల్మీకిపురం ... మదనపల్లి ...



మహిళా దినోత్సవంలో మరికొన్ని దృశ్యాలు : ఆజీవ ఎఫ్ పి ఓకు చెందిన శ్రీమతి స్వరూపకు నాబార్డ్ అవార్డు ,నీలోఫర్‌లో...నందికొట్కూరులో ...



బెంగళూరు జి ఐ సి సదస్సు ... మరికొన్ని దృశ్యాలు

To ADDRESS



పీలేరులో లయన్స్ సదస్సులో జ్యోతి ప్రజ్వలన

బట్వాడా కాకపోతే దయచేసి ఈ చిరునామాకు తిప్పిపంపండి

ఎడిటర్, ఏపిమాస్ కార్యాలయం, ప్లాట్ నెం.11-12, హుడా కాలని, తానీషా నగర్, డ్రీమ్ వ్యాలీ దగ్గర, మణికొండ, రంగారెడ్డి జిల్లా, హైదరాబాదు-500089